


# విజయభాను




విశాఖపట్నం, శుక్రవారం 10-05-2019 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 42 సంచిక : 208 పేజీలు : 8 వెల : 1 రూపాయి

### రాహుల్ పౌరసత్వంపై

# పిటిషన్ కొట్టివేత

## సుప్రీంలో రాహుల్‌కు ఊరట



దిల్లీ: కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ పౌరసత్వంపై దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు గురువారం కొట్టివేసింది. బ్రిటిష్ పౌరసత్వం ఉన్న రాహుల్‌ను ఎన్నికల్లో పోటీకి అనర్హుడిగా ప్రకటించాలంటూ న్యాయస్థానంలో పిటిషన్ దాఖలైంది. దీనిపై నేడు విచారణ చేపట్టిన కోర్టు.. పిటిషన్ విచారణకు అర్హం కాదని తోసిపుచ్చింది.

యూకేకు చెందిన ఓ కంపెనీ తమ వార్షిక డేటాలో రాహుల్ గాంధీని బ్రిటీష్ పౌరుడిగా పేర్కొందని, బ్రిటిష్ పౌరసత్వం తరువాయి 2లో..

# ప్రమాదంలో ప్రజాస్వామ్యం



అమరావతి: ప్రధాని మోదీ పాలనలోనే దేశంలో ఎప్పుడూ లేనంతగా అంత:కలహాలు రేగాయని తెదేపా అధినేత, సీఎం చంద్రబాబు ఆరోపించారు. స్వాతంత్ర్యం తర్వాత 70 ఏళ్లలో దేశం చూసిన ప్రధాన మంత్రుల్లో అస్సలు జవాబుదారీతనం లేని ప్రధాని మోదీయే అని పత్రికారంగం కూడా చెబుతోందన్నారు.

ట్విటర్‌లో ప్రధాని మోదీ పాలనపై విమర్శనాస్త్రాలు సంధించారు. ఒక్క మీడియా సమావేశం కూడా పెట్టని ప్రధానిగా మోదీ తప్ప మరెవరూ లేరంటూ ధ్వజమెత్తారు. దేశంలో మొదటిసారి నలుగురు సుప్రీంకోర్టు న్యాయమూర్తులు బయటికొచ్చి ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని తరువాయి 2లో..

### టివి-9

# రవిప్రకాష్‌పై కేసు నమోదు

- పాస్ పోర్ట్ స్వాధీనం.. పోలీసులు!
- రెండు రోజులుగా జాడతెలియని రవిప్రకాష్
- సిలికాన్ ఆంధ్రా సంజీవని ఆసుపత్రి వ్యవహారంపై దర్యాప్తు జరపాలి...
- స్థానికులు డిమాండ్.!



హైదరాబాద్/ విజయవాడః అలంద మీడియా సంస్థ కార్యదర్శి కౌశిక్ రావు ఫిర్యాదుపై సైబర్ క్రైమ్ పోలీస్లు పలు సెక్షన్లపై ఇప్పటివరకు టివి9 సి ఈ ఓ గా వ్యవహరించిన రవిప్రకాష్ పై కేసు నమోదుచేసి అతని పాస్ పోర్ట్ ని స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. దీనితో ప్రమేయమున్నట్లు ఫిర్యాదుచేసిన ఒక సినీ నటుడు ఇంటిని కూడా సోదాలు చేస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే మేలైన సమాజం కోసం టి వి9 ద్వారా అహర్నిశలు ప్రచారం చేసిన రవిప్రకాష్ ని ,సి ఈ ఓ పదవి నుండి తొలగించి నట్లు సమాచారం అందింది.

ఇలా ఉండగా కృష్ణా జిల్లా లోని ప్రముఖ నాట్యకేంద్రం కుచిపూడిలో తొలుత సిలికానాంధ్ర నిధులతో నిర్మిస్తామని ప్రకటించి నిర్మించిన ఆసుపత్రికి రవిప్రకాష్ తన వ్యక్తిగత విరాళం 4 కోట్లు ఇస్తున్నట్లు ప్రకటించటం ఆ మేరకు ఆసుపత్రికి రవిప్రకాష్ సిలికానాంధ్ర సంజీవని ఆసుపత్రి అని నామకరణం చెయ్యటంతో స్థానికులు తొలుత ఆగ్రహించారు. ముందు పేర్కొన్నట్లు సిలికానాంధ్ర నుండి ఆర్థిక తరువాయి 2లో..

### మంత్రి పదవికి

# కిడారి శ్రవణ్ రాజీనామా

- అనంతరం కిడారి ఆసక్తికర వ్యాఖ్యలు
- రాజీనామా చేయ్యాల్సి వచ్చింది!



అమరావతి: ఏపీ మంత్రి కిడారి శ్రవణ్ తన పదవికి రాజీనామా చేశారు. సచివాలయంలోని సీఎం కార్యాలయంలో రాజీనామా లేఖను ఆయన అందజేశారు. మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన ఆరు నెలల్లోపు చట్ట సభల్లో సభ్యుడిగా ఎన్నికవ్వాలి. వివిధ కారణాలతో అలా జరగనందున శ్రవణ్ రాజీనామా చేయాల్సి వచ్చింది. రాజీనామా లేఖను సమర్పించడానికి ముందుఉండవల్లిలోని సీఎం నివాసానికి చేరుకుని మంత్రి లోకేశ్‌తో చర్చించారు. అనంతరం సచివాలయానికి వెళ్లిన శ్రవణ్.. సీఎం కార్యాలయ అధికారులకు రాజీనామా లేఖను సమర్పించారు.

రాజ్యాంగ నియామకాల ప్రకారం మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన నేతలు.. ఆరు నెలల్లోపు ఏదో ఒక చట్టసభలో సభ్యుడిగా ఎన్నికవ్వాలి. అలా జరగని పక్షంలో తన పదవికి రాజీనామా చేయాల్సి ఉంటుంది. గతేడాది నవంబర్ 11న సీఎం చంద్రబాబు కేబినెట్‌ను విస్తరించారు. అప్పటికే శాసన మండలిలో సభ్యుడిగా ఉన్న ఎన్ఎండీ ఫరూక్‌తో పాటు కిడారి శ్రవణ్‌కు మంత్రులుగా అవకాశం కల్పించారు. ఈనెల 10వ తేదీతో ఆరునెలల గడువు ముగియడం.. ఇప్పటి వరకూ ఏ సభలోనూ శ్రవణ్ సభ్యుడిగా ఎన్నిక కాకపోవడంతో రాజీనామా చేయాల్సి వచ్చింది. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తన తండ్రి ప్రాతినిధ్యం వహించిన అరకు స్థానం నుంచి ఆయన పోటీ చేశారు.

**రాజీనామా అనంతరం కిడారి ఆసక్తికర వ్యాఖ్యలు**

కిడారి శ్రవణ్ కుమార్ గురువారం మధ్యాహ్నం తన మంత్రి పదవికి రాజీనామా చేశారు. కిడారి తన రాజీనామా లేఖను సచివాలయంలో సమర్పించారు. సచివాలయంలోని సీఎంవో అధికారుల నుంచి గవర్నర్ నరసింహన్‌కు ఈ రాజీనామా లేఖ వెళ్లనుంది. కాగా.. గతేడాది నవంబరు 11న చంద్రబాబు కేబినెట్‌లో మంత్రిగా కిడారి శ్రవణ్ ప్రమాణ స్వీకారం చేసిన విషయం విదితమే. రాజ్యాంగ నియమావళి ప్రకారం.. మంత్రిగా నియమితులైన వారు ఆరు నెలల్లోగా చట్ట సభకు ఎన్నిక కావాలి. తరువాయి 2లో..

# క్షిపణులను పరీక్షించిన ఉ.కొరియా

సియోల్ (దక్షిణ కొరియా): దీర్ఘశ్రేణి బహుళ రాకెట్ లాంచర్లు, వ్యూహాత్మక గైడెడ్ ఆయుధాలను పరీక్షించి వారం రోజులు కాక ముందే ఉత్తర కొరియా మరోసారి రెండు స్వల్ప శ్రేణి క్షిపణులను పరీక్షించింది. గురువారం ప్యాంగ్యాంగ్‌లోని వాయవ్య భాగంలోని సినో రీ నుంచి వీటిని తూర్పు వైపుగా పరీక్షించినట్లు దక్షిణ కొరియా ఆర్మీ ప్రకటించింది. అణ్వస్త్ర సమస్యపై చర్చించేందుకు అమెరికాకు చెందిన దౌత్యవేత్త దక్షిణ కొరియా చేరుకున్న నేపథ్యంలో ఉత్తరకొరియా ఈ పరీక్ష నిర్వహించడం గమనార్హం. ఉత్తరకొరియా భూభాగం మీదుగా ఒక క్షిపణి దాదాపు 420 కిలోమీటర్లు (260 మైళ్లు), మరో క్షిపణి 270 కిలోమీటర్లు దూసుకెళ్లాయని తెలిసింది.




### కౌంటింగ్ ఏజంట్ల జాబితాను

# సత్వరమే అందజేయాలి

## కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి కె.భాస్కర్



విశాఖపట్నం: ఈ నెల 23న జరుగనున్న ఓట్ల లెక్కింపునకు ఏజంట్లుగా నియమించేందుకు ప్రతి రాజకీయ పార్టీ తమ కౌంటింగ్ ఏజంట్ల జాబితాను సత్వరమే అందజేయాలని కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి కె.భాస్కర్ కోరారు. గురువారం కలక్టరేట్ సమావేశ మందిరంలో విశాఖపట్నం, అనకాపల్లి పార్లమెంట్ నియోజక వర్గాల పరిధిలో పోటీ చేసిన అభ్యర్థుల ప్రతినిధులతో ఆయన సమావేశమై ఓట్ల లెక్కింపు ప్రక్రియ, ఏజంట్ల నియామకం అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నియోజక వర్గంలోనూ ఒక ఆర్.ఓ. టేబుల్‌తో పాటు మరో 14 టేబుళ్లు పై ఓట్ల లెక్కింప ప్రక్రియ జరుగుతుందన్నారు. అదే విధంగా పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు ప్రత్యేక గదిలో 4 టేబుళ్ల పై జరుగుతుందన్నారు. టేబుల్ కి ఒకరు చొప్పున మొత్తం 19 మంది ఏజంట్ల పేర్లను ప్రతి అభ్యర్థి తమకు ఈ నెల 10వ తేదీలోపు అందజేయాలని కోరుతూ ఇప్పటికే అభ్యర్థులు అందరికీ లేఖలు పంపడం జరిగిందన్నారు. అయితే నేటి వరకూ ఏ ఒక్కరి నుండి తమకు ఎటు వంటి జాబిత అందలేదని తరువాయి 2లో..

### బాబు అభద్రతా భావంలో

# కూరుకుపోయారు

## వైకాపా నేత ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు



అమరావతి : చంద్రబాబు అసహనంతో గతంలో ఎప్పుడూ లేనివిధంగా ఎన్నికల రగడ జరుగుతోందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండలి ప్రతిపక్ష నేత ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినప్పటి నుంచి ఆపద్ధర్మ ముఖ్యమంత్రి చంద్రబాబు చేస్తున్న పనులేవీ గతంలో జరుగలేదన్నారు. రాష్ట్రంలో మొదటి విడతలో ఉద్దేశ పూర్వకంగానే ఎన్నికలు పెట్టారని చంద్రబాబు ఆరోపించడం ఎన్నికల సంఘాన్ని తప్పుపట్టడమేనని మండిపడ్డారు. అవివేకులే ఇలాంటివి చేస్తారని విమర్శించారు. ఈ ఎన్నికల్లో వైఎస్ జగన్ గెలుస్తారని, సీఎం అవుతారని అర్థమయ్యే చంద్రబాబు ఇటువంటి రగడ సృష్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**కావాలనే రాద్ధాంతం చేస్తున్నారు..**

ఎలక్షన్ కమిషన్ ఏడవ షెడ్యూల్ ప్రకారం ప్రకృతి వైపరీత్యాల సమయంలో.. ఎలక్షన్ కమిషన్ అనుమతితో సీఎం సమీక్షలు చేయొచ్చు. కానీ మిగతా సమయంలో సమీక్షలు చేయకూడదు. కానీ చంద్రబాబు కావాలనే సమీక్షలు తరువాయి 2లో..

# ఫాని ప్రభావం అంతరిక్షం నుంచి..

## చిత్రాలు విడుదల చేసిన నాసా

భువనేశ్వర్: ఫాని తుపాను ఇటీవల ఒడిశాలోని తీర ప్రాంత జిల్లాలను అతలాకుతలం చేసిన సంగతి తెలిసిందే. దీని ప్రభావంతో విద్యుత్, సమాచార వ్యవస్థ బాగా దెబ్బతిన్నాయి. అయితే విద్యుత్ వ్యవస్థ ఎంతగా ధ్వంసమైందో తెలిపే చిత్రాలను అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ నాసా గురువారం విడుదల చేసింది. భువనేశ్వర్, కటక్ నగరాల్లో తుపానుకు ముందు తర్వాతి పరిస్థితికి సంబంధించిన అంతరిక్ష చిత్రాలను నాసా ట్విటర్ ద్వారా పంచుకుంది. తుపానుకు ముందు ఏప్రిల్ 30, తుపాను అనంతరం రెండు రోజుల తర్వాత మే 5 నాటి చిత్రాలను పోస్ట్ చేసింది. ఇందులో తుపానుకు ముందు విద్యుత్ ధగధగలతో కళకళలాడిన నగరాలు, కాలనీలు తుపాను తర్వాత వెలవెలబోయినట్లు కనిపిస్తున్నాయి. ఫాని ప్రభావం వల్ల భారీ ట్రాన్స్‌మిషన్ టవర్లు, సుమారు 1.56 లక్షల సాధారణ విద్యుత్ స్తంభాలు విరిగిపోయినట్లు నాసా వెల్లడించింది. ఈ చిత్రాలు సువోమీ ఎన్‌పీపీ ఉపగ్రహంలోని విజిబుల్ ఇన్‌ఫ్రారెడ్ ఇమేజింగ్ రేడియో మీటర్ సూట్ (వీఐఐఆర్ఎస్) డేటా నుంచి సేకరించినవని తరువాయి 2లో..



## వార్డుల్లో తాగునీరు, పారిశుధ్యం మెరుగుపడాలి

### మున్సిపల్ కమిషనర్ రవిబాబు



శానిటేషన్ పనులు పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ రవిబాబు

నర్సీపట్నం : వార్డుల్లో వీధిలైట్లు, పారిశుద్యం, తాగునీటి సమస్యల పరిష్కారానికి సిబ్బంది కృషి చేయాలని నర్సీపట్నం మున్సిపల్ కమిషనర్ పి.రవిబాబు ఆదేశించారు.గురువారం 7, 8, 9 వార్డుల్లోవార్డు సందర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డుల్లో ఉన్న సమస్యలను ప్రజలను అడిగితెలుసుకున్నారు. మెరుగైన పారిశుద్యం కోసం ప్రతీ రోజూ కాలవలు శుభ్రం చేయాలని సిబ్బందికి సూచించారు. వీధి లైట్లు పని చేయని చోట సంబంధిత కాంట్రాక్టర్‌తో మాట్లాడి తక్షణమే ఏర్పాటు చేయాలన్నారు. కొళాయిల వద్దకు వెళ్లి నీళ్లు ఎలా వస్తున్నాయో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిఇఇ కామేశ్వరరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ గంగరాజు పాల్గొన్నారు.

## సౌత్ ఏషియన్ ఛాంపియన్‌షిప్ సెలక్షన్స్‌లో 8మంది క్రీడాకారులు ఎంపిక



విశాఖపట్నం : ఈనెల 4వతేదీ నుండి 7వతేదీ వరకు జరుగుచున్న ఆంధ్ర విశ్వవిద్యాలయ గ్రౌండ్‌లో పీసాపోలో ఇండియన్ క్యాంప్ పీసా పోలో అసోసియేషన్ మరియు ఆంధ్రప్రదేశ్ మరియు విశాఖజిల్లా పీసాపోలో అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుచున్నవి. నాత్ ఏషియన్ పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు 4నుంచి 7 వతేదీ వరకు పిసాపోలో ఇండియన్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. ఈ ఏషియన్ క్యాంప్‌కు 13 రాష్ట్రాల నుంచి క్రీడాకారులు రావలసి వుండగా ఫొని తుఫాను ప్రభావం వలన ట్రైన్స్ అంతరాయం కలగడం వలన రాలేకపోయారు. మన ఆంధ్రప్రదేశ్ నుంచి మాత్రమే ఏషియన్ క్యాంప్‌కు 14మంది సీనియర్ విభాగం, జూనియర్ విభాగం, సబ్ జూనియర్ విభాగం నుండి క్యాంప్‌కు రావడం జరిగింది. మన విశాఖజిల్లా నుంచి 8మంది ఏషియన్ క్యాంప్‌లో పాల్గొన్నారు.

డిసెంబర్ 2018లో జరిగిన జాతీయ పీసా పోలో పోటీలకు 14మంది వెళ్ళారు. జూనియర్, సబ్ జూనియర్, సీనియర్ విభాగాలలో వేరు, వేరుగా మెడల్ సాధించారు. జనవరి 2019 13వతేదీ నుంచి 15వతేదీ వరకు మహారాష్ట్ర బస్వవాలలో జరిగిన సౌత్ ఏషియన్ ఛాంపియన్‌షిప్ సెలక్షన్స్‌లో మన జిల్లాకు చెందిన 8మంది క్రీడాకారులు ఎంపిక అయ్యారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా విచ్చేసిన కొండా రాజీవ్, సి.హెచ్.కిరణ్‌కుమార్, పి.నూకరాజు, పవన్‌కుమార్, ఇండియన్ టీమ్‌కోచ్, కార్యదర్శి సి.హెచ్.నాగేశ్వరరావు, రాజేష్‌బాబు, కె.పైడిరాజు తదితరులు పాల్గొన్నారు.

### మలేరియా డెంగ్యూ ప్రభలకుండా

## ఈనెల 11,12 తేదీలలో మాస్ సర్వేలెన్స్

భీమునిపట్నం : జివిఎంసి పరిది భీమిలి జోనల్ ఏరియా లో ఉన్నఅన్ని వార్డ్ లలో ఈనెల 11,12 తేధీలలో మలేరియా డెంగ్యూ వంటి రోగాలు ప్రభలకుండా మాస్ సర్వేలెన్స్ కార్యక్రమం నిర్వహిస్తామని జోనల్ కమీ షనర్ సిహెచ్ గోవిందరావు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజలకు మలేరియా డెంగ్యూ వంటి రోగాలు ప్రభలకుండా తెసుకోవాల్సిన చర్యలు పై ఎన్యుమరేటర్లు ద్వారాపూర్తి అవగాహన కలిపిస్తారని దీనికి ప్రజలు అందరూ సహకరించాలని తెలిపారు.అలాగే మీ పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా వాడి వదిలిన టైర్ లు కొబ్బరి బొండాలలో దోమలు ఉత్పత్తి అవుతాయని అటువంటి వస్తువులు లేకుండా చుసుకోవాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జోనల్ కమీషనర్ సి హేచ్ గోవిందరావు,జోనల్ లెవెల్ స్పెషల్ ఆఫీసర్ బి.సన్యాసి నాయుడు,సూపర్ వైజర్లు,మలేరియా సిబ్బంది పారిశుద్ద్యం సిబ్బంది పాల్గొంటారని తెలిపారు.

## నేడు మున్సిపల్ ఓటర్ల జాబితా ప్రదర్శన

నర్సీపట్నం : ఈ నెల 10వ తేదీన మున్సిపల్ ఎన్నికల జాబితాను ప్రదర్శిస్తామని నర్సీపట్నం మున్సిపల్ కమిషనర్ పి.రవిబాబు తెలిపారు. గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ చిన్న చిన్న సాంకేతిక ఇబ్బందులు వాటిని వాటిన అధిగమిచి పక్కా జాబితాను ప్రకటించనున్నామన్నారు. వీటిపై ఎన్నికల సంఘం సూచనల ప్రకారం అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

## 926 ఎకరాల్లో కాఫీ మొక్కల పెంపకం

కొయ్యూరు : మండలంలో బూదరాళ్ల, అంతాడ, మఠం భీమవరం, మర్రివాడ, వెలగలపాలెం పంచాయతీల్లో ఈ ఏడాది 926 ఎకరాల్లో కాఫీ తోటల పెంపకానికి చర్యలు తీసుకొంటున్నట్లు ఉపాధి హామీ ఏపిఒ కొండబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ 315 ఎకరాల్లో ఉద్యాన తోటల పెంపకానికి చర్యలు తీసుకొంటున్నామన్నారు. గతేడాది ఈ పనులు వెలుగు ద్వారా చేపట్టగా ఈ ఏడాది ఉపాధి హామీ కింద చేస్తున్నామని తెలిపారు. మూడేళ్ల పాటు మొక్కల పెంపకానికి ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందన్నారు. మండలంలో 20 కిలో మీటర్ల మేర రహదారులకు ఇరువైపులా మొక్కలు నాటిస్తామన్నారు. వీటిని సక్రమంగా పెంచే విధంగా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత సాంకేతిక సహాయకులకు అప్పగిస్తామని తెలిపారు. జలశయాలు, చెరువు గట్లపై కొబ్బరి మొక్కలు పెంచడానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. మండలంలో 1000 కొబ్బరి మొక్కలు పెంచాలని లక్ష్యంగా పెట్టుకొన్నామన్నారు. ఇప్పటి వరకు తపాలా శాఖ ద్వారానే కూలీలకు చెల్లింపులు జరిగేవని, తొందరలో బ్యాంకుల ద్వారా జరిగే విధంగా ఉన్నతాధికారులకు ప్రతిపాస్తున్నట్లు కొండబాబు తెలిపారు.

## ఉపాధి పనుల పరిశీలన

రోలుగుంట : మండలంలో జరుగుతున్న ఉపాధి పనులకు ఎక్కువ మంది కూలీలను రప్పించి కొలతలు ప్రకారం పని చేయించాలని ఏపిఒ సూర్యమణి సూచించారు. ఆమె గ్రామంలో జరుగుతున్న ఉపాధి పనులను ఈ మేరకు పరిశీలన చేశారు. మస్తరు నమోదులో ఎలాంటి అవకతవకలు జరగకుండా చూడాలని క్షేత్ర స్థాయి సిబ్బందికి సూచించారు. పని ప్రదేశంలో కూలీలకు ఇబ్బందులు తలెత్తకుండా తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ నెలలో ఉపాధి కూలీల నమోదు సంఖ్యను అధికంగా పెంచాలని చెప్పారు.

## తాగునీటి పథకాల మరమ్మత్తులకు నిధులు మంజూరు

నాతవరం : వేసవిలో తాగునీటి పథకాలు, బోర్లు మరమ్మత్తులకు రూ.20లక్షలు కలెక్టర్ మంజూరు చేసినట్లు ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ ఎం.జయరాం తెలిపారు. మండలంలోనే అధికంగా తాగునీటి పథకాలు, బోర్లు, సోలార్ సిస్టమ్ స్కీమ్‌లు ఉన్నాయన్నారు. చిక్కుడుపాలెం వద్ద తాండవ నదిలో పైలట్ ప్రాజెక్టు కూడా ఉందన్నారు. ప్రస్తుతం ఎండలు కారణంగా భూగర్భ జలాలు అడుగంటిపోవడంతో తాగునీటి పథకాలు, బోర్లు తరచూ మరమ్మత్తులకు గురవుతున్నాయన్నారు. ప్రధానంగా బోర్లలో నీరు అడుగంటి పోవడంతో అదనంగా గొట్టాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. తక్షణ మరమ్మత్తులకు నిధులు సిద్దంగా ఉన్నాయన్నారు.

## 14న సర్వసభ్య సమావేశం

నర్సీపట్నం : ఈ నెల 14న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నామని నర్సీపట్నం ఎంపిడిఒ చినబాబు తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 22శాఖల అధికారులు అభివృద్ధి నివేదికలతో పాటు గత సమావేశంలో సభ్యులు లేవనెత్తిన అంశాలపై చర్యల సమాచారంతో హాజరు కావాలన్నారు. ఈ సమావేశానికి సంబంధిత అధికారి మాత్రమే హాజరు కావాలని సూచించారు. .

## బాలికలకు పంపిణీకి సైకిళ్లు సిద్ధం

రావికమతం : మండలంలో 8వ తరగతి చదువుతున్న బాలికలకు సైకిళ్లు పంపిణీ చేయనున్నట్టు ఎంఇఒ కె.అప్పారావు తెలిపారు. గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మండలంలో తొమ్మిది హైస్కూళ్లు, ఒక ఏపీ మోడల్ స్కూల్, తొమ్మిది యూపి స్కూళ్లలో 850 మంది విద్యార్థినులు 8వ తరగతి చదువుతున్నారని చెప్పారు. ప్రభుత్వం నుంచి అనుమతి రాగానే పంపిణీ చేస్తామని ఆయన చెప్పారు.

### సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల ఋణముల ద్వారా

## వ్యక్తిగత, సమాజ అభివృద్ధికి సిండికేట్ బ్యాంక్ తోడ్పడుతుంది

విశాఖపట్నం : సిండికేట్ బ్యాంక్ విశాఖపట్నం రీజనల్ మేనేజర్ గా ఎన్.శ్రీనివాసరావు ఈనెల 6వతేదీన నియమితులైనారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ కార్యక్రమంలో ఆయన ప్రసంగిస్తూ మునుపు శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం మరియు తూర్పు గోదావరి జిల్లాలకు విశాఖపట్నం కేంద్రంగా ఆగస్టు 7, 2014న ప్రాంతీయ కార్యాలయం ఏర్పడిందని, ఇప్పుడు క్రొత్తగా మరొక ప్రాంతీయ కార్యాలయం కాకినాడ కేంద్రంగా ఏప్రియల్ 29, 2019న ఏర్పడిందని తెలిపారు. ప్రస్తుతం విశాఖపట్నం రీజన్లో శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాలు కలవు. క్రొత్తగా ఏర్పడిన కాకినాడ రీజనల్ ఆఫీసు వలన విశాఖపట్నం రీజనలకు 60% వ్యాపారం తగ్గుతుందని తెలియచేశారు. ఇంకా ఆయన మాట్లాడుతూ రీజనల్ ఆఫీస్-న్యూ ఢిల్లీ మరియు కార్పొరేట్ ఆఫీస్-బెంగుళూరు మరియు జోనల్ ఆఫీసు-లక్నో లోను పనిచేసిన అపార అనుభవం ఉన్న తనను వ్యాపారాభివృద్ధి కోసం ఇక్కడ నియమించడం జరిగిందని తెలియచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇన్ఫ్రాస్ట్రక్చర్, రియల్ ఎస్టేట్, ఫార్మా కంపెనీలు, సిమెంటు మొదలగు ఇండస్ట్రీలు గల విశాఖపట్నం మీద ప్రత్యేక దృష్టి పెడుతున్నట్లు చెప్పారు. ప్రస్తుతం విశాఖపట్నం రీజియన్ వ్యాపారం 1420 కోట్లుగా ఉందని దీనిని మరింతగా పెంచేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా త్వరలోనే పలాస, పాలకొండ మరియు పార్వతీపురం ఏరియాలలో, విజయనగరం మరియు నావల్ డాక్యార్డ్ మరియు స్టీల్ ప్లాంట్లలో ప్రారంభించడానికి కసరత్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన ప్రసంగిస్తూ ఖాతాదారుల శ్రేయస్సే సిండికేట్ బ్యాంక్ అంతిమ లక్ష్యమని పేర్కొన్నారు. దీనిలో భాగంగా సమాజంలోని అన్ని వర్గాల మరియు స్థాయిల వారికి బ్యాంకింగ్ సేవలు అందాలని, తద్వారా వారి భవిష్యత్తు నిర్మాణానికి తోడ్పడాలని కృషిచేస్తున్నట్లు తెలిపారు.సమాజంలో గల అన్ని వర్గాలకు ఉపయోగపడేలా తమ బ్యాంక్ పలు రకాల ఖాతాలను అందుబాటులోకి తేవడం జరిగిందని, అదేవిధంగా గృహ, వాహన, విద్యా, వ్యక్తిగత ఋణముల ద్వారా సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల ఋణముల ద్వారా వ్యక్తిగత, సమాజ అభివృద్ధికి



సిండికేట్ బ్యాంక్ తోడ్పడుతున్నట్లు తెలిపారు. ఖాతాదారుల సేవలను మరింత విస్తృతపరిచే దిశగా ఏటిఎం, సిడిఎం, సిండికేట్ మొబైల్ బ్యాంకింగ్, ఇంటర్ నెట్ బ్యాంకింగ్ వంటి పలు సాంకేతిక మాధ్యమాలను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు.ఇంకా ఆయన ప్రస్తావనలో భాగంగా ప్రభుత్వం గ్రామీణ, పట్టణ ప్రాంత ప్రజలకు చేపట్టిన అభివృద్ధి కార్యక్రామల అమలులో సిండికేట్ బ్యాంకు ఎల్లప్పుడూ ముందజలో ఉంటుందని తెలిపారు. జన్ధన్ యోజన, ప్రధానమంత్రి సురక్ష భీమా యోజన, జీవన జ్యోతి బీమా యోజన, ప్రధానమంత్రి ఆవాస్ యోజన, ప్రధానమంత్రి ఎంప్లాయిమెంట్ గ్యారంటీ కార్యక్రమం వంటి పలు ప్రభుత్వ పథకాలను ప్రజలందరికీ చేర్చడంలో సిండికేట్ బ్యాంక్ కంకణం కట్టుకొని అమల ఎచేస్తున్నట్టు తెలిపారు.

ఈ కార్యక్రమంలో చీఫ్ మేనేజర్ జి.ఎస్. ఎన్.ఎన్. ప్రతాప్, సీనియర్ మేనేజర్ పి. ఎస్.ఎన్. మూర్తి మాట్లాడుతూ సిండికేట్ బ్యాంక్ యం.డి. సిఇఒ అడ్వాన్స్ సెక్షన్లో ఎంతో అనుభవం ఉన్న ఎన్. శ్రీనివాసరావుని విశాఖపట్నం రీజనల్ మేనేజర్గా నియమించడం జరిగిందని, వ్యాపారాభివృద్ధికి ఎంతగానో ఉపయోగ పడుతుందని ఆయనతో కలసి చేస్తున్నందుకు ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిండికేట్ బ్యాంకు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## మంత్రి పదవికి కిడారి శ్రవణ్ రాజీనామా

కానీ శ్రావణ్‌కు ఆరునెలల వ్యవధి ఈ నెల 10తో ముగియనుంది. రాజీనామా అనంతరం కిడారి మీడియాతో మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

రాజీనామా చేయ్యాల్సి వచ్చింది!

టీడీపీ సొంత కుటుంబంలో వ్యక్తిలాగా తనను ఆదరించిందని శ్రావణ్ ఆనందం వ్యక్తం చేశారు. మంత్రిగా 6నెలల్లో ప్రజా సేవ చేశానన్నారు. గిరిజన అభివృద్ధికి, అరకు నియోజకవర్గ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేశానని కిడారి చెప్పుకొచ్చారు. నిబంధనల ప్రకారం రాజీనామా చేయ్యాల్సి వచ్చిందని.. సీఎం చంద్రబాబు పార్టీ నేతలు, రాజకీయాల్లోకి కొత్తగా వచ్చిన వారి ఆదరిస్తారన్నారు. తనను బాబు ఎంతగానో ప్రోత్సహించి సహకరించారని చెప్పుకొచ్చారు. తాను చట్టసభల్లో సభ్యుడిగా కాకపోయినా ప్రజా సేవచేసే అవకాశం వచ్చిందని శ్రవణ్ ఆనందం వ్యక్తం చేశారు. కాగా 2019 ఎన్నికల్లో కిడారి శ్రావణ్ టీడీపీ అభ్యర్థిగా అరకు నుంచి పోటీ చేసిన విషయం విదితమే.

## కౌంటింగ్ ఏజంట్ల జాబితాను సత్వరమే అందజేయాలి

అన్నారు. కౌంటింగ్ ఏజంట్లుగా నియమితులు అయ్యే వారి పూర్వాపరాలు, గుణగణాలకు సంబందించి పోలీస్ వెరిఫికేషన్ చేయించాల్సి ఉందన్నారు. పోలీసులు ఇచ్చే నిరభ్యంతరకర దృవీకరణ పత్రం అంధారంగానే కౌంటింగ్ ఏజంట్లను నియమిస్తామన్నారు. ఇక ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే కౌంటింగ్ ఏజంట్ల జాబితాలను తమకు అందజేయాలని కలెక్టర్ కోరారు.

తొలుత పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు తదుపరి ఇ.వి.ఎం.ల్లో నిక్షిప్త మైన ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభమవుతుందన్నారు. పోస్టల్ బ్యాలెట్లను ముందుగా క్యూఆర్ కోడ్ ప్రకారం స్కానర్ ద్వారా తనిఖీ చేసి డూప్లికేట్ పోస్టల్ బ్యాలెట్లు ఏమైనా ఉన్నాయో గుర్తించి వాటిని తొలగించడం జరుగుతుందన్నారు. తదుపరి ఇ.వి.ఎం.ల్లో నిక్షిప్తమైన ఉన్న ఓట్లను లెక్కించడం జరుగుతుందన్నారు. ఈ ప్రక్రియ పూరైన తదుపరి సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు ప్రతి నియోజక వర్గంలో ఐదు పోలింగ్ స్టేషన్లను లాటరీ ద్వారా గుర్తించి, వాటికి సంబందించిన వి.వి.ప్యాట్ స్లిప్పు్లు లెక్కించడం జరుగుతుందన్నారు. ఈ ఓట్ల లెక్కింపు ప్రక్రియపై కౌంటింగ్ ఏజంట్లకు అవగాహన కల్పించేందుకు డమ్మీ ఇ.వి.ఎం.లు, డూప్లికేట్ వి.వి.ప్యాట్ స్లిప్స్ లెక్కింపుపై శిక్షణా తరగతులు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. కౌంటింగ్ కు హాజరయ్యే అధికారులు, సిబ్బంది, ఏజంట్ల సెల్ ఫోన్లను కౌంటింగ్ సెంటర్లోకి అనుమతించడంలేదన్నారు. సెల్ ఫోన్లను డిపాజిట్ చేసుకొనేందుకు ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియకు హాజరయ్యే వారందరికి ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజన సదుపాయాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఈ ఓట్ల లెక్కింపు ప్రక్రియ సజావుగా సాగేందుకు అందరూ సహకరించాలని ఆయన కోరారు.

జాయింట్ కలెక్టర్ జి.సృజన, ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు, వారి ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## రాహుల్ పౌరసత్వంపై పిటిషన్ కొట్టివేత

ఉన్న రాహుల్‌ను ఎన్నికల్లో పోటీ చేయకుండా అనర్హుడిగా ప్రకటించాలని కోరుతూ హిందూ మహాసభ కార్యకర్త సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఆయన ద్వంద్వ పౌరసత్వంపై విచారణ జరపాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. దీనిపై విచారించిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రంజన్ గొగొయ్ నేతృత్వంలోని ధర్మాసనం పిటిషన్‌ను తోసిపుచ్చింది. ఏదో ఒక కంపెనీ ఏదో ఒక పత్రాల్లో ఆయన(రాహుల్‌ను ఉద్దేశిస్తూ) బ్రిటిష్ వ్యక్తి అని పేర్కొంటే ఆయన బ్రిటిష్ పౌరుడు అయిపోతారా..? ఈ పిటిషన్‌కు ఎలాంటి అర్హత లేదు. దీన్ని మేం కొట్టివేస్తున్నాం అని ధర్మాసనం వెల్లడించింది.

రాహుల్ పౌరసత్వంపై గతంలోనూ దుమారం రేగిన విషయం తెలిసిందే. రాహుల్ పౌరసత్వ స్థితిని ప్రశ్నిస్తూ భాజపా ఎంపీ సుబ్రమణ్య స్వామి కేంద్ర హోంశాఖకు ఇటీవల ఫిర్యాదు చేశారు. దీంతో ఈ అంశంపై వివరణ ఇవ్వాలని కేంద్ర హోంశాఖ రాహుల్‌కు నోటీసులు కూడా జారీ చేసింది. అంతకుముందు ఇదే విషయమై 2015లో సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. రాహుల్ పౌరసత్వంపై సీబీఐ విచారణ జరిపేలా ఆదేశాలు ఇవ్వాలని ప్రజాహిత వ్యాజ్యం దాఖలైంది. అయితే దాన్ని సుప్రీంకోర్టు కొట్టివేసింది.

## టివి-9 రవిప్రకాష్‌పై కేసు నమోదు

చేయూత కు బదులుగా స్థానికంగా ప్రముఖులు,ధనవంతుల నుండి భారీ విరాలు వసూలు చేశారని స్థానికులు పేర్కొం టున్నారు.అలాంటిది స్థలం ఉచితం గా ఇచ్చిన ప్పటికీ దీని నిర్మాణం వ్యయం భారీగా చూపిస్తున్నారని పైగా అంతర్జాతీయ రోటరీ,లైన్స్ క్లబ్ లు అనేక విలువైన పరికరాలు ఉచితంగా సమకూరిస్తే అన్ని కోట్లు ఏవిధంగా ఖర్చు అవుతాయని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.రవిప్రకాష్ ఇచ్చినట్లు చెబుతున్న 4 కోట్లు ఎవరికి ఎప్పుడు ఇచ్చాడో కూడా తెలియదని పైగా స్థానికంగా ఏమాత్రం సంబంధం లేని వ్యక్తి పేరు పెట్టటాన్ని స్థానిక ప్రముఖులు ప్రారంభ సమయంలోనే ఆగ్రహం వ్యక్తం చేశారు.

తన ప్రసార సాధనం ద్వారా హాస్పటల్ నిర్మాణంకోసం భారీగా ప్రచారం చేసి ప్రవాస భారతీయుల నుండి కూడా పెద్దమొత్తంలో విరాళాలు సేకరించినట్లు అనోటా ఈనోటా తమకు తెలిసిందని స్థానికులు పేర్కొంటున్నారు. ఈ ఆసుపత్రి భవనానికి పరికరాలు, సిమెంట్, ఇనుము, టైల్స్ విరాళంగా కొందరు ఇస్తే అన్ని కోట్లు ఎలా అవుతాయి అనే దిశగా విచారణ చేపట్టాలి అని స్థానిక కళాపీఠం ప్రముఖుడు పేర్కొన్నారు. స్థానికంగా ఎంత,విదేశాలలో ఎంతో వసూలు చేసిన మొత్తాన్ని కనీసం దాతల పేర్లు కూడా సరైన రీతిలో లేవని ఒక ప్రముఖుడు వాపోయాడు.

ఏది ఏమైనా ఈ ఆస్పత్రి నిర్మాణంలో దాని వెనక ఏమైనా అవకతలు వుండి వుండే అవకాశం ఉన్నందున వెంటనే సూత్రధారులపై ముఖ్యంగా రవి ప్రకాష్ విరాళం ఇచ్చాడా లేదా అనే విషయం, విదేశాల్లో కలెక్షన్లు తదితర వివరాలు దర్యాప్తు జరిపి ఈ ప్రాంత ప్రజల్లో ఈ ఆసుపత్రి నిర్మాణం విషయం లో ఉన్న అనేక అనుమానాలు నివృత్తి చెయ్యాలని కూచిపూడి మరియు చుట్టుప్రక్క ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## ప్రమాదంలో ప్రజాస్వామ్యం

మీడియాతో చెప్పారని గుర్తు చేశారు. దేశంలో మొదటిసారి నలుగురు సుప్రీంకోర్టు న్యాయమూర్తులు బయటికొచ్చి ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడినట్టు ప్రెస్ కాన్ఫరెన్స్ పెట్టి చెప్పారు. దేశ చరిత్రలో తొలిసారి సాక్షాత్తూ రక్షణ శాఖ కార్యాలయంలోనే దేశ భద్రతకు సంబంధించిన పత్రాలు(రాఫెల్) మాయం కావడం ఎప్పుడైనా జరిగిందా?. బ్యాంకింగ్ వ్యవస్థపై ప్రజల నమ్మకాన్ని దెబ్బతీశారు. ఏటిఎంలను దిష్టిబొమ్మలుగా చేశారు. డిమానిటైజేషన్ పెద్ద కుంభకోణంగా మార్చారు. జిఎస్‌టి సక్రమంగా అమలు చేయడంలో ఘోరంగా విఫలమయ్యారు. రూపాయి విలువ దారుణంగా పతనం అయ్యింది. 72 ఏళ్ల స్వతంత్ర భారత చరిత్రలో ఇంత విఫల ప్రధానిని చూడలేదు అని చంద్రబాబు ఘాటు విమర్శలు గుప్పించారు.

## బాబు అభద్రతా భావంలో కూరుకుపోయారు

అంటూ రాద్ధాంతం చేస్తున్నారు. పోలవరం పర్యటనకు చంద్రబాబు వెళ్తే ఆయన వెనక నిబంధనలు ప్రకారం ఏ అధికారులు వెళ్ళలేదు. దాంతో అసహనానికి గురై చంద్రబాబు.. సీఎస్, సీనియర్ అధికారులపై పలు అభ్యంతర వ్యాఖ్యలు చేశారు. తెలుగుదేశం పార్టీ ఓడిపోతుందని, వైఎస్సార్ సీపీ గెలుస్తుందని చంద్రబాబు అసహనానికి గురవుతున్నారు. ఆయన అభద్రతా భావంలో కూరుకుపోయారు అని చంద్రబాబు తీరును ఉమ్మారెడ్డి ఎండగట్టారు.

### ఫొని ప్రభావం అంతరిక్షం నుంచి.. చిత్రాలు విడుదల చేసిన నాసా

నాసా పేర్కొంది. పూరీ, కుర్దా జిల్లాల్లో విద్యుత్, టెలికాం వ్యవస్థలను పునరుద్ధరించేందుకు ఒడిశా ప్రభుత్వం కేంద్రాన్ని సహకారం కోరింది. ప్రభుత్వ లెక్కల ప్రకారం అత్యధిక ఓల్టులను ప్రసారం చేసే భారీ ట్రాన్స్‌మిషన్ టవర్లు, పవర్ గ్రిడ్‌లు, సుమారు 5,030 కిలోమీటర్ల 33కేవీ విద్యుత్ లైన్లు, 38,613 కిలోమీటర్ల 11 కేవీ లైన్లు పూర్తిగా నాశనమయ్యాయి. ఇంకా 11 వేల ట్రాన్స్‌ఫార్మర్లు కూడా ధ్వంసమయ్యాయి.

## జడ్జీల పదోన్నతులపై కేంద్రానికి సుప్రీం షాక్

దిల్లీ: న్యాయమూర్తుల పదోన్నతుల విషయంలో కేంద్రప్రభుత్వం, సుప్రీంకోర్టు మధ్య మరోసారి విభేదాలు నెలకొన్నాయి. సుప్రీంకోర్టు న్యాయమూర్తుల నియామకం నిమిత్తం ఝార్ఖండ్ హైకోర్టు చీఫ్ జస్టిస్ అనిరుద్దా బోస్, గువాహటి హైకోర్టు చీఫ్ జస్టిస్ ఎ.ఎస్.బోపన్నల పేర్లను సుప్రీంకోర్టు కొలీజియం ఏప్రిల్ 12న సిఫారసు చేసింది. అయితే వీరి పదోన్నతికి కేంద్రం అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ అభ్యంతరాలను సర్వోన్నత న్యాయస్థానం తోసిపుచ్చింది. పదోన్నతికి సీనియారిటీతో పాటు యోగ్యత అనేది ప్రధానమని ఐదుగురు సీనియర్ న్యాయమూర్తులతో కూడిన కొలీజియం స్పష్టం చేసింది. ఈ మేరకు సుప్రీంకోర్టు జడ్జీలుగా జస్టిస్ అనిరుద్దా బోస్, జస్టిస్ బోపన్నల పేర్లను కొలీజియం మరోసారి ప్రతిపాదించింది. సీనియారిటీ, ప్రాంతీయ ప్రాతినిధ్యాల కారణంగా జస్టిస్ అనిరుద్ధా బోస్, జస్టిస్ బోపన్నల పేర్లను కేంద్ర ప్రభుత్వం తిరిగి కొలీజియంకు తిప్పి పంపింది.

# హిందూధర్మ పరిరక్షణే శారదాపీఠ లక్ష్యం

- వేదవిద్య, వైదికధర్మం సురక్షితకు కారణం ఆదిశంకరులే
- జూన్‌లో పీఠం ఉత్తరాధికారిగా కిరణ్ కుమార్ శర్మ
- హాజరుకానున్న ఉభయ రాష్ట్రాల సీఎంలు, మంత్రులు
- శ్రీ శారదాపీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి




విశాఖపట్నం : హిందూధర్మ పరిరక్షణే విశాఖ శ్రీ శారదాపీఠం లక్ష్యం అని, గడిచిన రెండు దశాబ్దాలుగా ఈ దిశగా పోరాటం చేస్తోందని జగద్గురు శంకరాచార్య విశాఖ శ్రీ శారదాపీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామివారు పేర్కొన్నారు. గురువారంనాడు స్థానిక శ్రీ శారదాపీఠం ప్రాంగణంలో ఆదిశంకరాచార్యుల జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భముగా శ్రీ శారదాపీఠం ఆధ్వర్యన వివిధ కార్యక్రమాలను పూజ్య స్వామివారి ఆధ్వర్యంలో నిర్వహించారు. భక్తులు, ఆధ్యాత్మికవేత్తలు, శ్రీ శారదాపీఠం ట్రస్టీలు సభ్యులతో జరిగిన సమావేశంలో శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామివారు అనుగ్రహభాషణం చేస్తూ భారతదేశంలో ఇప్పటికీ వేదవిద్య, వైదికధర్మం సురక్షితంగా నిలచి ఉండటానికి ప్రధానకారణం ఆదిశంకరులేనని తెలియజేసారు. ఆయన చూపించిన అద్వైత మార్గం అనుసరణీయమని, శ్రేయోదాయకమని తెలిపారు. ఆదిశంకరులు ప్రవచించిన సిద్ధాంతాన్ని వెల్లడించారు. దివ్యమైన ఆర్యసంస్కృతి, సంప్రదాయాన్ని ఉత్తరాధికారిగా కాపాడగలడన్న విశ్వాశాన్ని వ్యక్తం చేసారు. ఈ పరంపరలో భాగంగానే జూన్ 15, 16, 17 తేదిలలో విజయవాడ కృష్ణాతీరంలో కిరణ్ కుమార్ శర్మ సన్యాసాశ్రమంను ప్రదానం చేస్తున్నట్లుగా చెప్పారు. ఈ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా దుర్గమ్మ పాదాల చెంత నిర్వహించందుకు ప్రయత్నం ప్రారంభించామని తెలిపారు. శ్రీ శారదాపీఠం ఆధ్వర్యంలో జరిగే ఈ ఉత్తరాధికారి నియామక కార్యక్రమాన్ని రెండు తెలుగు రాష్ట్రాలనుంచేగాక, భారతావని నలువైపుల నుంచి విశేష సంఖ్యలో భక్తులు పాల్గొంటారని చెప్పారు. తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, క్యాబినెట్ మంత్రులు, ఆధ్యాత్మిక రంగ ప్రముఖులు, వివిధ పీఠాల ప్రతినిధులు హాజరువుతారని వివరించారు.

విజయవాడలో జరిగే కార్యక్రమ నిర్వాహణకు సంబంధించిన వివిధ కమిటీలను శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామి ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా తరలి వచ్చిన వివిధ



నలుదిశలా వ్యాప్తి చేసేందుకు తమ పీఠం కంకణం కట్టుకుందని అన్నారు. కన్నడ సీమలోని హొళీనర్సీపూర్ కు చెందిన శంకర పీఠాన్ని ఒక పరంపరగా ఆంధ్రదేశంలో విస్తరింప చేసేందుకు ప్రయత్నించామని, ఫలితంగానే శ్రీ శారదాపీఠం ఆవిర్భవించిందని వివరించారు. కుటుంబ వ్యవస్థ, ఆధ్యాత్మిక పరంపర హైందవ ధర్మంలో అత్యంత ప్రతిభావంతమైన అంశాలుగా పెద్దలు చెపుతారని పూజ్యస్వామిజీ అన్నారు. ఆ పరంపర కొనసాగిననాడే ధర్మపీఠాలన్నీ పదికాలాలపాటు జాతిసేవలో పునీతం కాగలవని తెలిపారు. ఈ విషయాలను దృష్టిలో ఉంచుకొని విశాఖ శ్రీ శారదాపీఠాధిపతిగా గురుపరంపరలో ఉత్తరాధికారి ఏర్పాటుకు తాము పూనుకున్నామని తెలియజేసారు. వేదవేదాంగాలు అభ్యసించిన, ఆధ్యాత్మిక సదవగాహన కలిగిఉన్న, అన్నిటికీమించి శ్రీ శారదాపీఠంతో తన బాల్యాన్నిముడి వేసుకున్న కిరణ్ కుమార్ శర్మను పీఠం ఉత్తరాధికారిగా నిర్ణయించామని రంగాల ప్రముఖులకు ఆహ్వాన పత్రిక, ఆమేధ్య, నిర్వాహణ, సౌకర్యాల కల్పన తదితర కమిటీల భాద్యతలను అప్పగించారు. విజయవాడలో జరుగుతున్న విశాఖ శ్రీ శారదాపీఠం ఉత్తరాధికారి నియామక కార్యక్రమం హైందువుల ఇంట జరిగే ఒకానొక పండుగలా సాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్వులూ భాగస్థులు కావాలనీ, తద్వారా శంకరుని ఆశీస్సులు పొందడాలని శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామివారు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో శ్రీ శారదాపీఠం ట్రస్టీలు డి.నరసింహారెడ్డి, ఎన్. సుబ్బారావు, ఆర్.శ్రీనివాస్, ఎల్. శరత్ బాబాబు, ఎమ్. రాఘవరావుతో పాటుగా వ్యాపారవేత్తలు భద్రతెడ్డి, మావూరి వెంకటరమణ, తిరుపతిరెడ్డి, ఎమ్.రామకృష్ణారెడ్డి, చొక్కాకుల వెంకటరావు, డా గొలుసుల శివభద్రతెడ్డి, పీఠం ధర్మాధికారి కామేశ్వరశర్వరావు మరియు పీఠం ఆస్థాన పండితుడు శ్రీ కృష్ణశర్మ మరియు పీఠం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# 12న ప్రాథమ చికిత్స అవగాహన కార్యక్రమం

**డా.రావుల వెంకట రమణారావు**

కాకినాడః కాకినాడ టూటౌన్ నూకాలమ్మగుడి వద్దగల వివేకానంద పార్కు లో ప్రథమ చికిత్సపై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు డా.రావుల వెంకటరమణారావు తెలిపారు. ఈ అవగాహనా కార్యక్రమం వెల్ఫేర్, వాకర్స్ అసోసియేషన్ తరపున ఆ సంస్థ అధ్యక్షుడు మరియు ఇండియన్ మెడికల్ అసోసియేషన్, సెయింట్ జాన్ అంబులెన్సు అసోసియేషన్, ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థల సంయుక్త ఆధ్యర్యంలో ప్రత్యేక శిక్షణ పొంది, భారత రాష్ట్రపతి ద్వారా 2017 నుండి 2022 వరకు ఫస్ట్ ఎయిడ్ సూపర్ ట్రైనెర్‌గా అధికార పత్రం పొందిన డా రావులశిక్షణనిస్తారు. వివేకానంద పార్క్‌లో ఉత్తరపు సింహ ద్వారము ఎదురుగా నున్న గ్యాలరీ వద్ద ప్రాథమిక చికిత్స పైన అవగాహన కలిగించుటంజరుగుతుందన్నారు. నేర్చుకోవాలనే ఉత్సాహం ఉన్నవారు ఆదివారం 12 సాయంత్రం 5.30 గంటలకు హాజరు కావాలన్నారు. ఈ శిక్షణ ఉచితంగా నేర్పుతూ ఎల్‌సీడీ ప్రొజెక్టర్ ద్వారా పార్కులో ఓపెన్‌గా అమర్చబడిన స్క్రీన్ పైన వివరిస్తూ నిర్వహించబడును.అందరు పాల్గొని నేర్చుకొని ప్రజలకు, మీ స్వంత వారికి, ప్రాణాపాయ పరిస్థితిలో ఉన్న ప్రతీవారికి ఉపయోగపడవచ్చునని డా రావుల వెంకట రమణా రావు తెలిపారు.

# మందు పాతరలను ధ్వంసం చేయగల డ్రోన్ ఆవిష్కరణ

## ఆవిష్కరించిన 16 ఏళ్ల హర్షవర్ధన్ సింగ్



డాబాగార్డెన్స్: ఎక్కడ పెట్టిన మందుపాతరలనైనా ఇట్టే పసిగట్టి ధ్వంసం చేయగల అధునాతన డ్రోన్ ను 16 ఏళ్ళ హర్షవర్ధన్ సింగ్ ఆవిష్కరించాడు.

ల్యాండ్ మైన్ లను కనిపెట్టి, నాశనం చేసే ఒక అద్భుతమైన డ్రోన్ 'ఈగల్ ఏ7' ను తయారు చేశాడు. బియస్ఏఫ్, సీఎస్ఫ్, ఆర్మీ, పోలీసు, ఇతర జవాన్ లకు ఎటువంటి ప్రమాదం జరక్కుండా నక్సల్స్‌ని గురి చూసి దీనిని ప్రయోగించ వచ్చు. అనేక దేశాలు దీని పేటెంట్ కోసం పోటీ పడగా సున్నితంగా తిరస్కరించిన హర్ష వర్ధన్, దీనిని మన దేశం కోసం మాత్రమే కనిపెట్టానని తన దేశంలో మాత్రమే ఉపయోగించాలని నిర్ణయించానని స్పష్టం చేశాడు. అధునాతన డ్రోన్ ఆవిష్కర్త సింగ్‌కి పోలీసులు, రక్షణ, సాయుధ దళాలు వివిధ అధికారుల నుంచి ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

# తగరపువలసలో రాగా మ్యూజిక్ స్కూల్

భీమునిపట్నం : భీమిలి ,తగరపువలస ప్రాంతాల్లో గల సంగీత ప్రియులు సంగీతం నేర్చుకోవడానికి నేటి వరకు విజయనగరం గాని , విశాఖపట్నం గాని వెళ్ళవలసి వచ్చేది ఇకపై ఆశ్రమ లేకుండా కీ బోర్డ్, గిటార్, వైలెన్, డ్రమ్స్ నేర్పించడానికి రాగా మ్యూజిక్ స్కూల్ తగరపువలసలో ప్రారంభించారు. ఈ స్కూల్ అధినేత చిప్పాడ సోమేశ్వరరావు మాట్లాడుతూ భీమిలి పరిధిలో గల విద్యార్థిని , విద్యార్థులు వేసవి సెలవులను సద్వినియోగం చేసుకోవడానికి రాగా మ్యూజిక్ స్కూల్ ఎంతో దోహద పడుతుందని లాభాపేక్ష తో కాకుండా నామమాత్రపు రుసుముతో తన విద్యను నలుగురికి పంచడానికి మాత్రమే ఈ స్కూల్ ప్రారంభించామని అన్నారు.

మా స్కూల్ లో ప్రముఖ సంగీత విద్వాంసులతో పని చేసిన అనుభవము ఉన్న వారు పిల్లలకు శిక్షణ ఇవ్వడానికి స్వయంగా ముందుకొచ్చారని వారికి నా ధన్యవాదాలు తెలియ చేస్తున్నానని స్కూల్ అధినేత సోమేశ్వరరావు అన్నారు. కీ బోర్డ్ శిక్షణ సోమేశ్వరరావు, సీ ఎస్ ఎస్ రావు, గిటార్ మరియు వైలెన్ శిక్షణ పూర్ణ, దుర్గాప్రసాద్ లు అందిస్తారని అన్నారు.

మహిళల్లో మనోస్థైర్యాన్ని రహదారి భద్రతపై అవగాహన కల్పించేందుకు

# 19న మహిళల కార్ ర్యాలీ

## ఫస్ట్ వుమెన్స్ కార్ ర్యాలీ పోస్టర్ ఆవిష్కరణ




విశాఖపట్నం : మహా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ నెల 19న మహిళల ర్యాలీని నిర్వహించనున్నట్లు మహా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తాటి ప్రభాకర్ పేర్కొన్నారు. గురువారం హోటల్ మేఘాలయలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మొదటిసారిగా మహిళలు కారు డ్రైవ్ చేస్తూ చేపట్టనున్న ఈ ర్యాలీని మహిళల్లో మనోస్థైర్యాన్ని, రహదారి భద్రతపై అవగాహన కల్పించే ఉద్దేశంతో నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పోస్టర్‌ను మిస్ వైజాగ్ కమల పూజిత, శ్రావణ్ కుమార్, పద్మజ, బేగం, మనోజ్ఞ తదితరులు ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశంలో ప్రతి నిమిషానికి ఓ ప్రమాదం నాలుగు నిమిషాలకు ఒకరు మృతి చెందుతున్నారని వీరిలో ఎక్కువ శాతం యువతీ యువకులే ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సీటు బెల్టు ధరించకపోవటం, మితిమీరిన వేగం ఈ ప్రమాదాలకు కారణమవుతున్నాయని తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రధానంగా మహిళల్లో కార్ డ్రైవింగ్ పై ఉన్న భయాలను తొలగించేందుకు రహదారి భద్రత పై అవగాహన కల్పించేందుకు ఈ కార్యాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి ఎటువంటి స్పాన్సర్స్ లేరని, తమ సంస్థ సభ్యుల సహకారంతో చేస్తున్నామన్నారు. కార్యక్రమానికి కేవలం ఎంట్రీ ఫీజు మాత్రమే తీసుకుంటున్నామని పేర్కొన్నారు. సుమారు 250 మందికి పైగా మహిళలు ర్యాలీలో పాల్గొంటారని తెలిపారు .ర్యాలీలో పాల్గొనేందుకు ఆసక్తి గల మహిళలు 9494875111, 949487133, 0891- 279 6300 నంబర్లలో సంప్రదించాలని ఈ సందర్భంగా వారు కోరారు.

# ఘనంగా గణబాబు జన్మదిన వేడుకలు



ములగాడ: పారిశ్రామిక ప్రాంతం 49వ వార్డు పరిధిలోగల దుర్గ నగర్ లో పశ్చిమ నియోజకవర్గ సిట్టింగ్ ఎమ్మెల్యే గణబాబు 50వ జన్మదిన వేడుకల సందర్భంగా తెలుగుదేశం పార్టీ వార్డు ఉపాధ్యక్షులు మజ్జి మాలినాయుడు ఆధ్వర్యంలో కేకును కట్ చేసి అందరికీ పంచిపెట్టారు అనంతరం చలివేంద్రాన్ని ప్రారంభించారు ఆయన చేతుల మీదగా స్థానిక ప్రజలకు మజ్జిగ పంపిణీ చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఈరోజు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గణబాబు జన్మదిన వేడుకల సందర్భంగా చలివేంద్రం ఏర్పాటు చేశామని దీన్ని స్థానిక ప్రజలు అందరు సద్వినియోగం చేసుకోవాలని అదేవిధంగా గణబాబు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో క్షేమంగా ఉండాలని ఈ పారిశ్రామిక ప్రాంత ప్రజలందరూ కోరుకుంటున్నామని అన్నారు ఆయన ఇప్పటివరకు ఈ ప్రాంత ప్రజలకు ఎన్నో సేవలు అందించారని మళ్లీ ప్రభుత్వం అధికారులకు వస్తే ఇంకా ఎన్నో సంక్షేమ పథకాలు ప్రజలకు అదే విధంగా కృషి చేస్తారని ఆయన అన్నారు.

కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు జగదీష్ ,మురళి, నర్సింగ్ రావు, నాగరాజు, కృష్ణ, రాము, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ తైక్వాండో పోటీలకు మధురవాడ యువకులు



మధురవాడ, ఇంటర్నేషనల్ ఓపెన్ చాలెంజింగ్ తైక్వాండో పోటీలకు మధురవాడ కు చెందిన ఇద్దరు యువకులు ఎంపిక జూన్ 11వ తేదీ నుండి 16వ తేదీ వరకు ఢిల్లీలో జరుగునున్న ఓపెన్ చాలెంజింగ్ ఇంటర్నేషనల్ తైక్వాండో పోటీలకు మధురవాడ స్వతంత్ర నగరానికి చెందిన యువకులు బీ.ఎస్సీ. కంప్యూటర్ సైన్స్ చదువుతున్న కొలికూరి మోహన్ కుమార్, మరియు బి.ఎ. ఫస్ట్ ఇయర్ చదువుతున్న బెహరా మనోజ్ లు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా మోహన్ కుమార్, మనోజ్ లు మాట్లాడుతూ. మేము శిక్షణ పొందుతున్న న్యూ ఆంధ్ర ప్రదేశ్ తైక్వాండో అసోసియేషన్ ద్వారా ఎంపికై జూన్ 11వ తేదీ నుండి 16వ తేదీ వరకు ఢిల్లీలో జరుగు నున్న ఓపెన్ చాలెంజింగ్ ఇంటర్నేషనల్ తైక్వాండో పోటీలలో తలపడి ఇండియాకి స్వర్ణ పతకం సాధించి తెస్తామని తమ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు, జూన్ 9వ తేదీన విశాఖ నుంచి ఢిల్లీ కి ప్రయాణం అవుతున్నట్లు తెలిపారు. వీరిని స్థానిక నేత తాతపూడి ప్రదీప్ కుమార్ ప్రోత్సహిస్తూ తన వంతు సహాయంగా వీరికివెయ్యి రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా ప్రదీప్కుమార్ మాట్లాడుతూ క్రీడలలో భారతదేశానికి వన్నె తెచ్చే విధంగా నేటితరం యువత ఉండాలని భావిస్తూ నా వంతు సహకారం అందిస్తున్నానని అన్నారు.

# నన్నయ సెట్ ఫలితాలు విడుదల

## నన్నయ సెట్ లో అమ్మాయిల హవా



విశాఖపట్నం : రాష్ట్ర వ్యాప్తంగా ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం నిర్వహించిన నన్నయ సెట్ 2019 పరీక్ష ఫలితాలను గురువారం విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య ఎస్.టేకి విడుదల చేసారు. నన్నయ సెట్ పరీక్షలు ముగిసిన 24 లోపు ఫలితాలను విడుదల చేయడంపై వీసీ ఆచార్య ఎ.వి.ప్రసాదరావు, రెక్టార్ ఆచార్య పి.సురేష్ వర్మలు డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ ను అభినందించారు. దీనిపై రిజిస్ట్రార్ ఆచార్య ఎస్.టేకి మాట్లాడుతూ ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలోని పీజీ ప్రవేశాల కొరకు నిర్వహించిన నన్నయ సెట్ 2019 పరీక్ష ఫలితాలు విడుదల చేయడం జరిగిందని దీనిలో అమ్మాయిలు అధిక సంఖ్యలో ఉత్తీర్ణులైయ్యారని అన్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి విద్యార్థిని విద్యార్థులు నన్నయ సెట్ 2019 పరీక్షలు వ్రాసారని మంచి స్పందన వచ్చిందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విశాఖపట్నం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి జిల్లాల్లోని 9 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసి సమర్థవంతంగా పరీక్షలు నిర్వహించామని చెప్పారు. 6, 7, 8 తేదిలలో పరీక్షలు నిర్వహించి 9వ తేది ఉదయం పరీక్ష ఫలితాలను ఇవ్వడం జరిగిందని తెలిపారు. నన్నయ సెట్ పరీక్షల ఉత్తీర్ణతలో అమ్మాయిలే ప్రతిభను కనపరిచాలని అన్నారు. వివిధ విభాగాలలో మొదటి ఐదు స్థానాలు సాధించిన విద్యార్థుల వివరాలను ఆయన వెల్లడించారు. లైఫ్ సైన్సెస్ లో మొదటి ర్యాంక్ పి.మణితేజ, 2వ ర్యాంక్ బి.సత్యకృష్ణప్రభు, 3వ ర్యాంక్ పి.హారిక, 4వ ర్యాంక్ జె.భవనీనాగవసుధ, 5వ ర్యాంక్ ఎస్.ఝాన్సీరాణి లు మొదటి ఐదు స్థానాలు దక్కించుకున్నారు.

ఫిజికల్ సైన్సెస్ లో మొదటి ర్యాంక్ ఎం.అఖిల్, 2వ ర్యాంక్ పి.జ్యోతి, 3వ ర్యాంక్ ఎం.నవీన్ కుమార్, 4వ ర్యాంక్ ఐ.దుర్గామహాలక్ష్మి, 5వ ర్యాంక్ ఎం.నాగసునీత లు ఉన్నారు. మ్యాథ్మెటికల్ సైన్సెస్ లో మొదటి ర్యాంక్ వి.మహేశ్వరి, 2వ ర్యాంక్ ఎన్.ప్రశాంతి, 3వ ర్యాంక్ కె.శ్రీవనిత, 4వ ర్యాంక్ వలిజన్ షేక్, 5వ ర్యాంక్ వై.నాగరత్నశ్రీ, కెమికల్ సైన్సెస్ లో మొదటి ర్యాంక్ కె.అర్పితభవ్య, 2వ ర్యాంక్ కె.జయశ్రీ, 3వ ర్యాంక్ జి.చంద్రశేఖర్, 4వ ర్యాంక్ బి.సంహిత, 5వ ర్యాంక్ ఎన్.మౌనిక లు సాధించారు. జియాలజీ లో మొదటి ర్యాంక్ వి.శ్రీకృష్ణవేణి, 2వ ర్యాంక్ జి.గణపతమ్మ, 3వ ర్యాంక్ ఎం.గణపతి, 4వ ర్యాంక్ డి.వంశికృష్ణ, 5వ ర్యాంక్ కె.రవివర్మ లు సాధించారు. కంప్యూటర్ సైన్సెస్ లో మొదటి ర్యాంక్ కె.స్వాతి, 2వ ర్యాంక్ కె.శ్రవనినాగలక్ష్మి, 3వ ర్యాంక్ ఎం.మణిదీప్, 4వ ర్యాంక్ కె.నాగఫణిదీప్, ఎ.ఇందిరసాయి లు సాధించారు. హ్యూమానిటిస్ అండ్ సోషల్ సైన్సెస్ మొదటి ర్యాంక్ ఆర్.సాయిబాబు, 2వ ర్యాంక్ జి.వీరాంజనేయులు, 3వ ర్యాంక్ కె.ప్రకాష్, 4వ ర్యాంక్ వి.పద్మరాజు, 5వ ర్యాంక్ ఎస్.వెంకటేష్ లు సాధించారు. ఇంగ్లిషు లో మొదటి ర్యాంక్ శ్రీపూర్ణిమరత్నమంజుషా, 2వ ర్యాంక్ వై.ప్రతిభగ్రెస్, 3వ ర్యాంక్ ఎ.వర్రప్రసాద్, 4వ ర్యాంక్ కె.రత్నసుష్మా, 5వ ర్యాంక్ డి.రేణుక లు సాధించారు. తెలుగు లో మొదటి ర్యాంక్ ఎం.దేవి, 2వ ర్యాంక్ డి.సుజన, 3వ ర్యాంక్ డి.సునీత, 4వ ర్యాంక్ పి.దుర్గాప్రసాద్, 5వ ర్యాంక్ కె.అజయ్ లు సాధించారు. హిందీ పరీక్షలో మొదటి ర్యాంక్ కె.లావణ్య, 2వ ర్యాంక్ కె.మేరీగ్రెస్, 3వ ర్యాంక్ లలితనాగవెంకటసాహిత్య, 4వ ర్యాంక్ తేజ్ బషీర్ అహ్మద్ షేక్, 5వ ర్యాంక్ జి.శ్రీహారిక లు సాధించారు. అలాగే ఎం.పి.ఈ.డీ పరీక్ష ఫలితాలను దేహదారుఢ్య పరీక్షలు నిర్వహించిన అనంతరం వచ్చిన ఫలితాలు ఆదారంగా ప్రకటిస్తామని చెప్పారు. పరీక్ష ఫలితాలు ర్యాంకుల ఆధారంగా యూనివర్సిటి వెబ్ సైట్ www.aknu.edu.in ద్వారా తెలుసుకోవచ్చని అన్నారు.

సమర్ధవంతంగా పరీక్షలు నిర్వహించి అత్యంత వేగవంతంగా ఫలితాలను అందించడానికి కృషి చేసిన యూనివర్సిటి డైరెక్టర్ అఫ్ అడ్మిషన్స్ డా.డి.జ్యోతిర్మయి, అసోసియేట్ డైరెక్టర్స్ డా.కె.వి.స్వామి, డా.కె.దీప్తి మరియు వారి బృందాన్ని అభినందించారు.

# ప్రశాంతి పాలిటెక్నిక్ లో ఉచిత పాలిటెక్నిక్ శిక్షణ తీసుకున్న విద్యార్థులు పాలిసెట్ లో ప్రతిభ

అచ్యుతాపురం : ప్రశాంతి పాలిటెక్నిక్ కళాశాలలో ఉచిత పాలిటెక్నిక్ శిక్షణ తీసుకున్న విద్యార్థులు పాలిసెట్ లో ప్రతిభ కనబరిచినట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె శ్రీనివాసరావు శుక్రవారం తెలిపారు . రాష్ట్రస్థాయిలో మొల్లేటి గిరి మహేశ్వరరావు 760 ,లాలం భువనేశ్వరి 1550 ర్యా శీకులు సాధించారన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు పాలిసెట్ లో ఉత్తమ ర్యా శీకులు సాధించడం అభినందనీయమని కళాశాల చైర్మన్ ధర్మిరెడ్డి ప్రసాద్ అన్నారు .

విజయభాను

సంపాదకీయం

# ఎలక్షన్ కమిషన్ పక్షపాతం

భారత ప్రజాస్వామ్యానికి ప్రపంచవ్యాప్త గుర్తింపు తేవడంలో ఎన్నికల సంఘం పాత్ర తక్కువేమీ కాదు. కానీ ఈ ఎన్నికల సందర్భంగా ఎన్నికల కమిషన్ పక్షపాతంతో వ్యవహరిస్తున్నదనే విమర్శలకు ఆస్కారం ఏర్పడటం విచారకరం. ప్రధాని మోదీ, బీజేపీ అధ్యక్షుడు అమిత్ షాతో పాటు పలువురు అధికార పార్టీ నాయకులు విద్వేషపూరిత ప్రసంగాలు కావిస్తుంటే ఎన్నికల కమిషన్ కట్ట డి చేయడం లేదనేది ప్రబలంగా నెలకొన్న అభిప్రాయం. మోదీ, అమిత్ షా అభ్యంతరకర వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదులు చేసినప్పటికీ, ఏ నిర్ణయమూ తీసుకోకుండా తాత్సారం చేసింది. అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంలో కీలకమైన ఎన్నికల ప్రక్రియ సాగుతున్నప్పుడు అధికారపక్షంపై వచ్చిన ఆరోపణలపై ఇంత ఉదాసీనత ప్రదర్శించడం రాజ్యాంగసంస్థకు మచ్చ తెచ్చింది. ఎన్నికల కమిషన్ వెంటనే నిర్ణయం తీసుకోవాలని ఆదేశించాలంటూ కాంగ్రెస్ పార్టీ సుప్రీంకోర్టును ఆశ్రయించవలసి వచ్చింది. ఈ నెల 6వ తేదీలోగా కాంగ్రెస్ పార్టీ ఫిర్యాదులపై నిర్ణ యం తీసుకోవాలని సుప్రీంకోర్టు గడువు విధించడంతో హడావుడిగా నిర్ణయాలను ప్రకటించింది. మోదీ, అమిత్ షా ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించారనే ఆరోపణలను తిరస్కరించింది. అయి తే ఎన్నికల కమిషన్‌లోని ముగ్గురు సభ్యులలో ఒకరు ఈ నిర్ణయంతో ఏకీభవించలేదనే వార్తలు వెలువడ్డాయి. ఎన్నికల కమిషన్ నిర్ణయం తీసుకున్న తీరుపై పారదర్శకంగా వ్యవహరిస్తే బాగుండే ది. ఎన్నికలను సజావుగా నిర్వహించడమే కాదు, రాజకీయపక్షాల పట్ల నిష్పక్షపాతంగా వ్యవహరించడంలో కూడా ఎన్నికల కమిషన్ ప్రజల మన్ననలను పొందాలె. ఎన్నికల కమిషన్, న్యాయస్థానం ఈ వ్యాఖ్యలను తప్పు పడుతాయా లేదా అనేది వేరే విషయం. ప్రధా ని, అధికార పార్టీ అధ్యక్ష స్థానాలలో ఉన్నవారు చాలా సంయమనం పాటించాల్సి ఉంటుంది. దేశంలో ఇప్పటివరకు ప్రధానిగా, అధికార పార్టీ నాయకులుగా వ్యవహరించిన వారెవరూ ఎన్నికలలో ఈ స్థాయిలో మాట్లాడలేదు. సైనిక దళాల ఫొటోలను, కార్యకలాపాలను ఎన్నికల ప్రచారానికి వాడుకోవద్దని ఎన్నికల కమిషన్ గత నెలలో స్పష్టమైన ఆదేశం జారీచేసింది. అయినా ప్రధాని రెండు ప్రసంగాలలో ఇవే అంశాలు ప్రస్తావించారు. ప్రధాని మోదీ, అమిత్ షా వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరంగా ఉండటంతో కాంగ్రెస్ పార్టీ సుప్రీం కోర్టులో తేల్చుకోవాలని ప్రయత్నిస్తున్నది. ఎన్నికల కమిషన్, న్యాయస్థానం ఈ వ్యాఖ్యలను తప్పు పడుతాయా లేదా అనేది వేరే విషయం. ప్రధా ని, అధికార పార్టీ అధ్యక్ష స్థానాలలో ఉన్నవారు చాలా సంయమనం పాటించాల్సి ఉంటుంది. దేశంలో ఇప్పటివరకు ప్రధానిగా, అధికార పార్టీ నాయకులుగా వ్యవహరించిన వారెవరూ ఎన్నికలలో ఈ స్థాయిలో మాట్లాడలేదు. సైనిక దళాల ఫొటోలను, కార్యకలాపాలను ఎన్నికల ప్రచారానికి వాడుకోవద్దని ఎన్నికల కమిషన్ గత నెలలో స్పష్టమైన ఆదేశం జారీచేసింది. అయినా ప్రధాని రెండు ప్రసంగాలలో ఇవే అంశాలు ప్రస్తావించా రు. మహారాష్ట్రలోని లాతూరులో ప్రసంగిస్తూ కొత్త ఓటర్లు తమ మొదటి ఓటును బాలాకోట్ వైమానిక దాడి వీరులకు, పుల్వామా దాడిలో మరణించిన సైనికులకు అంకితమివ్వాలన్నారు. వార్ధాలో మాట్లాడుతూ- రాహుల్‌గాంధీ కేరళలోని ఒక నియోజకవర్గం నుంచి పోటీ చేయడానికి అల్పసంఖ్యాకవర్గాల సంఖ్య ఎక్కువ ఉండ టం కారణమని విమర్శించారు. రాజస్థాన్‌లోని బర్మార్‌లో మాట్లాడుతూ- అణ్వాయుధాలు ఉన్నది ఎందుకు? దీపావళి కోసం కాదు అం టూ పాకిస్థాన్‌ను ఉద్దేశించి అన్నారు. ప్రధాని పదవిలో ఉన్న వారి ప్రసంగాలను ప్రపంచదేశాలు గమనిస్తుంటాయి. అందువల్ల ఆచితూచి మాట్లాడాలె. ఎంతో సంయమనాన్ని ప్రదర్శించాలె. దివంగత ప్రధాని రాజీవ్‌గాంధీపై ప్రధాని చేసిన విమర్శలు కూడా సంస్కారవంతంగా లేవు. అమిత్ షా కూడా రాహుల్‌గాంధీ పోటీచేస్తున్న వయనాడ్‌లోని ఊరేగింపులు చూస్తే భారత్‌లోనా, పాకిస్థాన్‌లోనా అనేది చెప్పడం కష్టమని వ్యాఖ్యానించడం సమంజసంగా లేదు. రాజకీయ నాయకులు ఏమి మాట్లాడినా తప్పుపడుతూ కట్టడి చేయడం ప్రజాస్వామ్యం కాదు. స్వేచ్ఛగా ప్రసంగాలు సాగించాల్సిందే. కానీ ఉచితానుచితాలు గ్రహించి మసులుకోవాలె. ఇతర రాజకీయపక్షాల నాయకులు ఎంతో సంయమనంగా, వివేచనతో మాట్లాడినా ప్రజాస్వామ్య స్ఫూర్తి కి భిన్నంగా తప్పు పట్టిన ఎన్నికల కమిషన్ అధికార పార్టీ పెద్దలు మాట్లాడినప్పుడు మౌనం వహించడం పద్ధతి కాదు. బీజేపీ నాయకుల ప్రచారాన్ని తిప్పికొట్టడంలో కాంగ్రెస్ పార్టీ వైఫల్యం కూడా కనిపిస్తున్నది. ఎన్నికల సమయంలో బీజేపీ తన ఐదేండ్ల పాలనా తీరు, ప్రజల సమస్యలు చర్చకు రాకుండా ఉద్వేగాలను రెచ్చగొడుతుందనేది తెలిసిందే.

# ఘనంగా ఎమ్మెల్యే గణబాబు జన్మదిన వేడుకలు

## యువత స్వచ్ఛందంగా పలు సేవా కార్యక్రమాలు







గోపాలపట్నం : విశాఖ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ పిజివిఆర్ నాయుడు (గణబాబు) పుట్టిన రోజు వేడుకలు గోపాలపట్నంలో గల ఆయన నివాసంలో ఘనంగా జరుపుకున్నారు. తెలుగుదేశం పార్టీ అభిమానులు, కార్యకర్తలు, ముఖ్య నాయకులు, సహచర శాసనసభ్యులు హాజరై గణబాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

అభిమానులు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను కట్ చేసి అభిమానులతో ఆనందోత్సాహలలో మునిగి తేలారు.

# అమెరికా తయారీ.. చైనా వాడకం..!

## ఎన్ఎస్ఏ మాల్‌వేర్‌ను కొట్టేసిన డ్రాగన్

న్యూయార్క్: మీ దగ్గర బెత్తం తీసుకొని మీ స్నేహితులను కొడితే ఎలా ఉంటుందో ఇప్పుడు అమెరికా పరిస్థితి కూడా అలానే ఉంది. అమెరికాలోని అత్యంత కీలకమైన నేషనల్ సెక్యూరిటీ ఏజెన్సీ హ్యాకింగ్ టూల్స్‌ను చైనాకు చెందిన గూఢచారులు తస్కరించారు. వాటిల్లో మార్పులు చేసి అమెరికా మిత్రదేశాలు, ఆసియా, యూరప్‌లోని ప్రైవేటు కంపెనీలపై దాడులు చేశారని ప్రముఖ సైబర్ సెక్యూరిటీ సంస్థ సిమాంటిక్ వెల్లడించింది. ఇలా జరగడం ఇదే తొలిసారి.

అసలేం జరిగిందంటే..

చైనా ప్రభుత్వం కోసం పనిచేస్తున్న బకీస్ అనే హ్యాకర్ల బృందం ఎన్ఎస్ఏకు చెందిన రెండు హ్యాకింగ్ టూల్స్‌ని హ్యాక్ చేశారు. వీటిలో మార్పులు చేసి అమెరికా మిత్రదేశాలైన బెల్జియం, లక్సంబర్గ్, వియత్నాం, ఫిలిప్పీన్స్, హాంకాంగ్‌లోని పరిశోధనా కేంద్రాలు, విద్యా సంస్థలు, కంప్యూటర్ నెట్‌వర్క్‌లను లక్ష్యంగా చేసుకొన్నారు.

సాధారణంగా ఎన్ఎస్ఏ ఈ టూల్స్‌ను చైనాకు వ్యతిరేకంగా వినియోగిస్తుంది. ది బకీస్ గ్రూప్‌నకు ఆ టూల్స్ ఎలా చేరాయనేది సిమాంటిక్ చెప్పలేకపోతోంది. తాజాగా అమెరికా తన సైబర్ సెక్యూరిటీకి సంబంధించిన కొన్ని కీలక టూల్స్‌పై పట్టు కోల్పోయినట్లు సమాచారం. ఇది ఒక వ్యక్తి నుంచి తుపాకి లాక్కోని అతన్నే కాల్చేయడం వంటిదని సైబర్ నిపుణులు వ్యాఖ్యానిస్తున్నారు. అమెరికా నుంచి అపహరించిన మాల్‌వేర్‌టూల్స్‌తోనే అమెరికా రక్షణ రంగ కంపెనీలనే లక్ష్యంగా చేసుకొన్నాయి. దీంతో చైనాకు చెందిన సైబర్ హ్యాకర్లు అమెరికా సైబర్ హ్యాకర్ల కంటే బలోపేతంగా ఉన్నారన్న విషయం స్పష్టమైంది. మరోపక్క ఎన్ఎస్ఏ ఈ నివేదికపై నోరు మెదపట్లేదు.

కవి సమయం

# 'నిర్భయ'

ఉర, ఉర, ఉర అయ్యాడు
ఉరికి బలియైయ్యాడు
ఉసురు పోసుకున్నడు
నా ప్రాణం తిన్నడు
ప్రేమించానంటూ; అడ్డదారి కాసాడు
తిరిగి ప్రేమించలేదు నేనంటేను
యాసిడ్ దాడులు చేశాడు
నా ప్రాణము గాలిలో కల్పాడు
ఎం కీర్తి పొందాడు
ఆ, దుర్మాగుడు - కామాంధుడు ...॥ఉర॥
ఆ, దుర్మాగులు - కామాంధులకు
ఉరి తీసినా! తప్పు లేదంటాను
నేను వినలేకపోయినా!... కనలేకపోయినా!
నా ఆత్మకి శాంతి చెందాలంటే;
ఉరి తీయ్యి వల్సిందే అంటాను ...॥ఉర॥
భావితరాలకు ఇలాంటి వాళ్లు
తారాస పడకూడదంటే;
ఉరియె మార్గం
నిర్భయంగా ఆడపిల్ల అర్ధరాత్రి
క్షేమముగా ఇంటికి చేరిన నాడే!
స్త్రీకి నిజమైన స్వతంత్రం వచ్చిందనుకో!
ప్రేమ విలువ తెల్సిన వారేవరైనా!
యాసిడ్ దాడులు చేస్తారా!
ఆ, దుర్మాగులకు శిక్షలు - జరిమానాలు విధించి - విడ్చిపెడితే;
వీధిలో ఇలాంటివాళ్లు పుట్టుకొస్తునే ఉంటే...
స్త్రీకి నిర్భయం ఉండేదెప్పుడు? ...॥ఉర॥

...కవితా రచన
యల్.సిద్ధూ

# పంచాంగం

మాసం : వైశాఖ తిథి : షష్ఠి రా.9.22; పునర్వసు ప.2.22; రా.వ.9.53ల 11.24.

శుక్రవారం 10-05-2019

**మేషం** : రుణం ఏ కొంతైనా తీర్చాలన్న మీ లక్ష్యం నెరవేరుతుంది. దీర్ఘ కాలంగా వాయిదా పడుతూ వస్తున్న పనులు పూర్తవుతాయి. ఆది, సోమవారాల్లో కుటుంబీకులతో కలహాలు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకోవలసి ఉంటుంది. **వృషభం** : మీ వ్యక్తిగత విషయాలు ఇతరుల ముందుకు ఏకరువు పెట్టడం మంచిది కాదని గమనించండి. వివాహ, ఉద్యోగ యత్నాలు ఫలిస్తాయి. కాంట్రాక్టు సంబంధించిన వ్యవహారాల్లో పునరాలోచన అవసరం. బంధువులతో చిన్న చిన్న కలహాలు జరిగే ఆస్కారం ఉంది. **మిథునం** : ప్రైవేటు సంస్థల్లోని వారికి నిరుత్సాహం తప్పదు. హోటల్, తినుబండారాలు, క్యాటరింగ్, వృత్తుల వారికి పురోభివృద్ధి. విద్యార్థులకు క్రీడ, కళారంగాల్లో మంచి గుర్తింపు లభిస్తుంది. చిట్స్, ఫైనాన్స్ రంగాల వారికి ఒత్తిడి తప్పదు. **కర్కాటకం** : రావలసిన ధనం కోసం శ్రమాధిక్యత, ప్రయా సలు తప్పవు. గృహ మరమ్మతులు, మార్పులు అనుకూలిస్తాయి. భాగస్వామిక వ్యాపారాల్లో కష్టనష్టాలు ఎదుర్కోవలసి వస్తుంది. నిరుద్యోగుల యత్నాలు నెరవేరగలవు. **సింహం** : మీ కుటుంబీకుల ఆరోగ్యం విషయంలో మెలకువ అవసరం. మీ వాహనం ఇతరులకు ఇవ్వటం వల్ల ఇబ్బందులకు గురికాక తప్పదు. చీటికి, మాటికి ఎదుటివారిపై అసహనం ప్రదర్శిస్తారు. **కన్య** :రావలసిన పత్రాలు చేతి కందుతాయి. వ్యవసాయ రంగాల వారికి ఆశాజనకం. ఆడంబరాలకు, విలా సాలకు ధనం విరివిగా వ్యయం చేస్తారు. కుటుంబీకుల ఆరోగ్యంలో జాగ్రత్త అవసరం. క్రీడలపట్ల ఆసక్తి పెరుగు తుంది. విదేశాలు వెళ్లేందుకు చేసే ప్రయత్నాలు అనుకూలిస్తాయి. **తుల** : దైవ కార్యక్రమాల పట్ల ఏకాగ్రత వహిం చలేరు. నూతన పరిచయాలు ఎడబాటు, ఇతరత్రా చికాకులు అధికమవుతాయి. ఇంజినీరింగ్, మెడికల్, శాస్త్ర రంగాల వారికి గుర్తింపు లభిస్తుంది. నూతన ప్రయాణాలు, తీర్థయాత్రలు అను కూలిస్తాయి. **వృశ్చికం** :ఉపాధ్యా యులకు గుర్తింపు లభిస్తుంది. నూతన వ్యాపారాలు ప్రగతి పథంలో సాగుతాయి. పెద్దల మాటల పెడచెవిన పెట్టి ఇబ్బం దులకు గురికాకండి. దూర ప్రయాణాలు, తీర్థ యాత్రలు అనుకూలిస్తాయి. బంధువుల మధ్య సయోధ్య లోపిస్తుంది. **ధనుస్సు** : ప్రముఖుల కలయిక వాయిదా పడుతుంది. ఐరన్, సిమెంట్, కలప వ్యాపారస్తులకు పురోభివృద్ధి. స్త్రీలకు పనివారితో సమస్యలు తలెత్తుతాయి. విద్యార్థినులకు ప్రేమ వ్యవ హా రాల్లో ఆశా భంగం తప్పదు. బహుమతులు అంద జేస్తారు. **మకరం** : ఎరు వులు, క్రిమి సంహారక మందులు, రసాయన సుగంధ ద్రవ్య వ్యాపారస్తులకు అనుకూలమైన కాలం. ధనం విరివిగా వ్యయం చేస్తారు. ఉద్యోగస్తులకు అధికారులతో ఏకీభావం కుదరదు. వైద్యరంగాల్లోని వారికి శస్త్రచికిత్సల సమయంలో ఏకాగ్రత అవసరం. **కుంభం** : వస్త్ర, బంగారు, వెండి, లోహ వ్యాపారస్తులకు పురోభివృద్ధి. గృహంలో మార్పులు, చేర్పులు చేస్తారు. ఆత్మీయులతో ఉల్లాసంగా గడుపుతారు. మీ కార్యక్రమాలు, పనులు వాయిదా పడతాయి. అకాల భోజనం వల్ల ఆరోగ్యంలో చికాకులు తప్పవు. **.మీనం** : ప్రియతములలో ఒకరికి వీడ్కోలు పలుకుతారు. కాంట్రాక్టర్లకు నూతన ఒప్పందాలు అనుకూలిస్తాయి. ఆర్థిక లావాదేవీలు సామాన్యంగా ఉంటాయి. స్త్రీలకు తల కళ్లు నరాలకు సంబంధించిన చికాకులు అధికమవుతాయి.

# సౌరాష్ట్రే సోమనాథంచ..

సంకీర్తన





పరమశివుని ద్వాదశ జ్యోతిర్లింగాలలో ప్రథమస్థానంలో వున్న సోమనాథక్షేత్రం గుజరాత్‌లో వుంది. లయకారకుడు జ్యోతిర్లింగ ఆకారంలో భక్తులకు యుగయుగాల నుంచి దర్శనమిస్తూ అభయమిస్తున్నారు. అనేక దండయాత్రలకు గురైనప్పటికీ తిరిగి పునర్ నిర్మితమైన క్షేత్రమది. సిరిసంపదలతో వున్న ఈ క్షేత్రంపైకి అనేక మంది విదేశీపాలకులు దండయాత్రలు చేశారు. చంద్రునికి శాపవిముక్తి జరిగిన క్షేత్రం కాబట్టే సోమనాథక్షేత్రంగా పేరొం దింది. దక్షప్రజాపతి తన 27 కుమార్తెలను చంద్రునికిచ్చి వివాహం చేశాడు. అయితే చంద్రుడు రోహిణితో మాత్రమే సఖ్యంగా వున్నాడని మిగిలిన భార్యలు తమ తండ్రైన దక్షప్రజాపతికి ఫిర్యాదు చేశారు. దీంతో ఆగ్రహం చెందిన ఆయన చంద్రుడు క్షయవ్యాధితో బాధపడాలని శాప మిచ్చాడు. దీంతో భూలోకంపై వచ్చిన చంద్రుడు ప్రస్తుత క్షేత్రమున్న ప్రాంతంలో శివ విగ్రహాన్ని ప్రతిష్టించి తపస్సు చేశాడు. తపస్సుకు మెచ్చిన పరమేశ్వరుడు ప్రత్యక్షమై శాపం నుంచి విముక్తి కలిగించాడు. 27 సతీమణులను సరిసమానంగా చూసుకోవాలని చంద్రునికి హితవు పలికాడు. చంద్రునికి శాపవిముక్తి జరిగిన ప్రదేశం కాబట్టి సోమనాథక్షేత్రంగా పేరొచ్చింది.

చంద్రుడికి ఈ క్షేత్రంలో శాపవిముక్తి కలిగింది. దీంతో ఆయన పరమానందభరితుడై బంగా రంతో ఆలయం నిర్మించినట్టు తెలుస్తోంది. అనంతరం రావణా సురుడు వెండితో ఆలయాన్ని నిర్మించగా, ద్వాపరయుగంలో శ్రీకృష్ణుడు చందనపు చెక్కలతో నూతన ఆలయాన్ని నిర్మించి నట్టు పురాణాలు పేర్కొం టున్నాయి. శివపురాణం, నంది పురాణంలో పరమేశ్వ రుడు ఇలా పేర్కొం టాడు. 'అన్ని చోట్ల నేనుంటాను. పన్నెండు ప్రదే శాల్లో మాత్రం మరింత ప్రభావ వంతంగా వుంటాను' ఈ పన్నెండు ప్రదేశాలనే ద్వాదశ జ్యోతిర్లింగాలు అని పిలుస్తారు. సాక్షాత్తు ఆ లయకారకుడు ప్రత్యక్షంగా ఈ క్షేత్రాల్లో కొలువ్కైవున్నాడు.

అందుకనే ఈ క్షేత్రాలు పరమపవిత్రమైనవి. ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రాల్లో గుజరాత్‌లోని సోమనాథ ఆలయం మొదటిది. అందుకనే ఇది మహిమాన్విత క్షేత్రమైంది. సోమనాథ క్షేత్రంలో భారీ సంపద వుండటంతో అనేకసార్లు దండ యాత్రలకు గురైంది. క్రీ.శ. 1024లో గజనీ పాలకుడ్కైన మహమ్మద్ చేసిన దండయాత్రలో ఆలయం తీవ్ర నష్టానికి గురైంది. ఆ సమయం లోనే ఆలయం నుంచి ఎక్కువ సంపదను గజనీకి తరలించినట్టు చారిత్రక గ్రంథాలు వెల్లడిస్తున్నాయి. అనంతరం స్థానిక పాలకులు తిరిగి నిర్మించారు. దిల్లీ పాలకుడ్కైన అల్లావుద్దీన్ ఖిల్జీ, మొగల్ చక్రవర్తి ఔరంగజేబ్ పాలనలోనూ ఆలయంపై దాడులు జరిగాయి. జునాగఢ్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైన తరువాత ఉక్కుమనిషి, భారతదేశ ప్రథమ హోంమంత్రి వల్లభాయ్‌పటేల్ ఆలయాన్ని సందర్శించి పునర్ నిర్మాణానికి ఆదేశాలిచ్చారు. 1951లో నూతన ఆలయ నిర్మాణం పూర్తయింది. భారత దేశ రాష్ట్రపతి బాబురాజేంద్రప్రసాద్ ఆలయాన్ని ప్రారం భించారు.

ఆలయాన్ని తిరిగి నిర్మించేందుకు నిధుల సేకరణ చేయకుండా కేవలం భక్తులు ఇచ్చిన విరాళాలతో నిర్మించడం విశేషం. యుగయుగాలుగా భక్తుల కోసం కొలువ్కైవున్న సోమనాథమూర్తి తన దివ్యశక్తితో అందరిని ఆశీర్వదిస్తుంటారు.

**సౌరాష్ట్రే సోమనాథంచ...**

ద్వాదశ జ్యోతిర్లింగ దర్శనాల్లో మొదటి లింగం సోమనాథ్‌లో వుంది. ఈ పట్టణాన్ని ప్రభాస్ పటాన్ అనికూడా పిలుస్తారు.




## ఈ నెల 16 నుంచి 20 వరకు
## చింతాలమ్మ తీర్థ మహోత్సవాలు

కొయ్యూరు : ఈ నెల 16 నుండి 20 వరకు కేడిపేట ఘాట్ రోడ్డులో ఉన్న శ్రీచింతాలమ్మ తల్లి జాతర ఘనంగా నిర్వహించ నున్నామని ఆలయ కమిటీ బి.రాజుబాబు, ఆర్.శ్రీనివాసరావు, శ్రీనివాసచౌదరి, శ్రీరాములు తెలిపారు.

# రైతులు తమ భూములను తప్పకుండా భూసార పరీక్ష చేయించాలి

గొలుగొండ : రైతులు తమ భూములను తప్పకుండా భూసార పరీక్ష చేయించి అనంతరం పంట సాగుతో అనుకూలంగా ఉంటుందని వ్యవసాయశాఖ ఏఓ మధుసూధనరావు అన్నారు. గుండుపాలలో గురువారం నిర్వహించిన వ్యవసాయ ప్రణాళిక సమావేశంలో వరిలో విత్తన వినియోగంపై రైతులతో అవగాహన కల్పించారు. రైతులు గ్రామస్థాయి వ్యవసాయ ప్రణాళికపై అవగాహన చేసుకొని ప్రాంతాల్లో వేసే పంటలకు అనువుగా ఉండే విధంగా భూసార పరీక్షలు నిర్వహించాలన్నారు. పొలాల్లో పచ్చిరొట్ట పెంపకం ద్వారా భూమి సారవంతంగా మారుతుందని ఇందుకు రైతులు పచ్చిరొట్ట విత్తనాలను తీసుకొని జల్లాలని సూచించారు. దీంతో తెగుళ్ల అధికం అవుతున్నాయని విత్తన మార్పు జరగాలని ఇందుకు రైతులు ఆసక్తి కనబర్చాలని ఏఓ రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మ బిటిఎం సిహెచ్.లక్ష్మికిశోర్, ఎంపిఇఒ జి.వెంకటేష్, ఎస్.వరలక్ష్మి, రైతులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఏఓ మధుసూధనరావు

# నూకాలమ్మ హుండీ ఆదాయం రూ.46 లక్షలు



అనకాపల్లి : ఉత్తరాంధ్రలో పేరుపొందిన అనకాపల్లి నూకాలమ్మకు భక్తులు హుండీలో సమర్పించిన కానుకలను బుధవారం లెక్కించారు. దేవస్థానం కల్యాణ మండపంలో లెక్కింపు కార్య క్రమం చేపట్టారు. అమ్మవారి జాతర ఈనెల 3వ తేదీతో ముగిసింది. జాతర నెలరోజులు భక్తులు భారీగా నూకాలమ్మను దర్శించు కున్నారు. నగదు రూపంలో రూ.46.63 లక్షలు రాగా బంగారం 94 గ్రాములు, వెండి 1.850 కేజీలు వచ్చినట్లు దేవస్థానం సహాయ కమిషనర్ ఎన్.సుజాత తెలిపారు. డిప్యూటీ కమిషనర్ ఎన్‌వీఎస్ఎన్ మూర్తి, ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరాజు పర్యవేక్షించారు. శ్రీవారి భక్తులు, దేవస్థానం సిబ్బంది లెక్కింపులో పాల్గొన్నారు.

# ఘనంగా ఆదిశంకరాచార్యుల జయంతి

యలమంచిలి : ఘనంగా ఆదిశంకరాచార్యుల జయంతి వేడుకలు ఏటికొప్పాక గ్రామంలో గల శ్రీ ఓంకారేశ్వర స్వామి దేవాలయాలలో శ్రీ ఆది శంకరాచార్యుల జయంతి ఉత్సవాలు గురువారం నాడు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆదిశంకరాచార్యుల వారి విగ్రహానికి ఆలయ ధర్మకర్త కర్రి అప్పల నాయుడు పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కర్రి భాస్కరు వరహాల, శ్రీనివాసు, నూకరాజు, సమరసత సేవా ఫౌండేషన్ జిల్లా ధర్మప్రచారకి ఏ గంగాధర్ పాల్గొన్నారు.



## సిబిఎస్ఇ 10వ తరగతి ఫలితాలలో ఓక్రిడ్జి విద్యార్థుల విజయ పరంపర


ఎవి


సాయం రోయ్


శైలేంద్ర

విశాఖపట్నం : ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు ఇటీవల వెలువడిన సిబిఎస్ఇ పదవ తరగతి ఫలితాలలో ఘన విజయం సాధించారు. ఈ పరీక్షలలో ఓక్రిడ్జ్ విద్యార్థి సాయన్ రాయ్ 482/500 మార్కులతో స్కూల్ టాపర్‌గా నిలిచాడు. శైలేంద్ర అల్లం మరియు అవి నళిన్ 470/500 మార్కులతో తదుపరి స్థానంలో నిలిచారు. ఓక్రిడ్జ్ నిరంతర విజయపరంపర కొనసాగిస్తూ 100% ఉత్తీర్ణతను సాధించినది. పరీక్షకు హాజరైన విద్యార్థులలో 22% మంది 90 మరియు ఆపైబడిన మార్కులు శాతం సాధించారు.

స్కూల్‌లో అగ్రస్థానంలో నిలిచిన సాయన్ రాయ్ మాట్లాడుతూ ఓక్రిడ్జర్‌గా ఎప్పుడూ ప్రత్యేకత ఉంటుందని అన్నారు. విద్యార్థుల మధ్య పరస్పర అవగాహన మరియు విద్యార్థి మరియు ఉపాధ్యాయుని మధ్య ఉండే సంభందానికి సరైన అర్థం బోధపడిందని అన్నారు. తన విజయానికి సహకరించి ఉపాధ్యాయులకు మరియు ఓక్రిడ్జ్ మొత్తం సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సరైన సమతుల్యత నా వ్యక్తిత్వ వికాసానికి మరియు వాస్తవిక ప్రపంచాన్ని ఎదుర్కొవడానికి దోహదపడిందని అన్నారు.ఈ సందర్భంగా ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ (విశాఖపట్నం) ప్రిన్సిపాల్ బిజు బేబి మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులకు అందించిన సరైన మార్గదర్శకం వలనే ఇంతటి ఉత్తమ విజయం సాధించామని అన్నారు. విద్యాపరమైన అంశాలతో పాటు ఇతర కార్యకలాపాలలో రాణిస్తున్న విద్యార్థులను మరియు ప్రోత్సహిస్తున్న విద్యార్థులను అభినందించారు.ఇటీవలే ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ నోర్డ్ ఆంగ్లియా ఎడ్యుకేషన్ ప్రపంచపు పేరొందిన ఉత్తమ పాఠశాలల సంస్థ నందు చేరినట్లు వెల్లడించారు. ఇప్పుడు ఓక్రిడ్జ్ విద్యార్థులు 28 దేశాలలోని 61 అంతర్జాతీయ పాఠశాలలతో అనుసంధానం కలిగి ఉత్తమ వనరులు, మద్దతు మరియు ప్రపంచ వ్యాప్త అవకాశాలకు మార్గం ఏర్పడిందని వివరించారు.

# ముగిసిన వేసవి శిక్షణా శిబిరం

విశాఖపట్నం : బాల వికాస్ ఫౌండేషన్ నిర్వహణలో ప్రేమసమాజం వారి సౌజన్యంతో సంయుక్త ఆధ్వర్యంలో 6వ తేదీ నుండి 9వ తేదీ వరకు మ్యాజిక్ షో మరియు కార్టూన్ మేకింగ్ డ్రాయింగ్‌పై నిర్వహించిన వేసవి శిక్షణా శిబిరం వేడుకగా ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నగర ప్రముఖులు భరణి కాన రామారావు హాజరైనారు. అనంతరం ఆయన విద్యార్థులనుద్దేశించి ప్రసంగిస్తూ వేసవి శిక్షణా శిబిరంలో శిక్షణ పొందిన ప్రతి అంశంపై చక్కని అవగాహన పెంచుకోవాలన్నారు.

బాగా చదువుకొని ఉత్తమ విద్యార్థులుగా రాణించాలని పేర్కొన్నారు. గౌరవ అతిథిగా విచ్చేసిన ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త ఎం.వి. రాజశేఖర్ వేసవి శిక్షణా శిబిరంలో పాల్గొన్న విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి భక్తిని అలవర్చుకొని, సంస్కారాన్ని పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బాల వికాస్ ఫౌండేషన్ కార్యదర్శి నరవ ప్రకాశరావు, ఉపాధ్యక్షులు పడాల వెంకటేశ్వర రావు, జాన్‌వెస్లీ విద్యార్థి విద్యార్థులు వారి తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


శిక్షణా శిబిరంలో పాల్గొన్న విద్యార్థులతో అతిథులు

# మున్సిపల్ ఎన్నికలకు ఓటర్ల జాబితా తయారీ

యలమంచిలి రూరల్ : స్థానిక ఎన్నికలకు యలమంచిలి మున్సిపాలిటీ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఓటర్ల జాబితా తయారు చేసే పనిలో వారు నిమగ్నమయ్యారు. ఈ నెల 10న దీనిపై అధికారికంగా ప్రకటన చేయడానికి కమిషనర్ సింహాచలం సన్నాహాలు చేస్తున్నారు. జాబితా ప్రకటించిన తర్వాత ఏవైనా అభ్యంతరాలు ఉంటే వాటిని స్వీకరించనున్నారు. పురపాలక సంఘానికి గత ఎన్నికలతో పోలిస్తే యలమంచిలి మున్సిపాలిటీలో ఓటర్ల సంఖ్య బాగా పెరిగింది. అప్పుడు మున్సిపాలిటీ పరిధిలో 12,037 కుటుంబాలు నివాసం ఉండగా 46,712 మంది జనాభా ఉన్నారు. వీరిలో ఓటర్లు 31,031 మంది ఉండేవారు. తాజాగా ఓటర్ల సంఖ్య 35,228 మందికి పెరిగింది. అంటే గత ఎన్నికలతో పోలిస్తే ఓటర్ల సంఖ్య 4197 పెరిగింది. పురుష ఓటర్లు 16,923 మంది ఉండగా మహిళలు 18300 మంది ఉన్నారు. పురుషుల కంటే మహిళలు 1377 ఎక్కువగా ఉన్నారు. దీంతో సార్వత్రిక ఎన్నికల తరహాలో ఎన్నికల్లోనూ ఓట్లే కీలకం కానున్నాయి.

తొలుత పంచాయతీగా ఉండే యలమంచిలి మున్సిపాలిటీగా మారింది. కొద్ది రోజులు ప్రత్యేక అధికారుల పాలనలో నడిచిన మున్సిపాలిటీకి 2014లో ఎన్నికలు జరిగాయి. ప్రజలు టీడీపీ పాలకవర్గానికి పగ్గాలు అప్పగించారు. వీరి పదవీకాలం ముగియడంతో మున్సిపల్ ఎన్నికలకు ఎన్నికల కమిషన్ రంగం సిద్ధం చేసింది. మున్సిపాలిటీ పరిధిలో 24 వార్డులు ఉన్నాయి. ప్రస్తుత పాలకవర్గం 24 మంది కౌన్సిలర్లలో 23 మంది టీడీపీ వారు కాగా ఒక్కరే వైసిపికి కౌన్సిలర్‌గా ఉన్నారు.

# వినియోగదారుల హక్కుల కోసం అవగాహన సదస్సు




భీమునిపట్నం : వినియోగదారులు తమ హక్కులను పూర్తిగా తెలుసుకోవాలని విశాఖ జిల్లా వినియోగదారుల సంఘాల సమాఖ్య అధ్యక్షులు కాండ్రేగుల వెంకటరమణ అన్నారు. గురువారం భీమిలి ప్రెస్ క్లబ్ లో విని యోగ దారుల హక్కులు, చట్టం పై జరిగిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారులకు చట్టపరంగా పలు హక్కులు కల్పించడం జరిగిందని దాని ప్రకారం ఏ నష్టం వాటిల్లినా నష్ట పరిహారం పొందే అవకాశం ఉందన్నారు. అయితే ఈ చట్టం గురించి తెలుసుకునే ముందు ఏ విధంగా తాము వినియోగాల సంబంధించి మోసాలను, నష్టాలను ముందు గుర్తించా లన్నారు. ఎవరు, ఎక్కుడ మోసానికి గురైనా వినియోగ దారుల చట్టం ద్వారా మోసాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలుతో పాటు నష్ట పరిహారం పొందవచ్చన్నారు. భీమిలీ జోనల్ కమీషనర్ సి.హెచ్.గోవిందరావు మాట్లాడుతూ ప్రజా ప్రయోజన చట్టాలు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పదకాలపై స్వచ్ఛంద సంస్థలు అవగాహన నిర్వహించడం ద్వారా ప్రజలను చైతన్య వంతులను చేయాలని పిలుపునిచ్చారు యుక్త వయస్సు నుంచి అవగాహన ఉన్నట్లు అయితే సమస్యలను ఎక్కడికక్కడ పరిష్కరించు కోవచ్చని అన్నారు. అంతే కాకుండా తమవద్దకు సమాచార హక్కు కొరకు వచ్చే దరఖాస్తులు సత్వరమే పరిష్కరించి వారికి తగిన సమాచారాన్ని వెంటనే అందజేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా దీనికి సంబంధించిన వివరాలను అందరికి అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం అద్యక్షులు ఎం. ఆనందరావు, కార్యదర్శి కె. సన్యాసి నాయడు, గౌరవ అద్యక్షులు కె ఎస్ ఆర్. కృష్ణారావు, జి.మురళి. రాజ్ పురోహిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో
# ప్రీ స్కూల్ విద్యార్థులకు సర్టిఫికేట్‌లు పంపిణీ



భీమునిపట్నం : తగరపువలస బాస్కర్ రావు వీధిలో అంగన్వాడి కేంద్రంలో ప్రీ స్కూల్ పూర్తి చేసు కున్న మేడ్జింగ్ అంగన్వాడి కేంద్రంలో స్కూల్స్ యుకేజీ పాస్ అయి ఒకటో తరగతిలో ప్రామోట్ అయిన విద్యార్థులకు కన్వికేషన్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలకు జోనల్ కమీషనర్ సి.హెచ్ గోవందరావు,ప్రోజెక్ట్ డైరెక్టర్ వై.సునందలు సుమారు 20 మంది విద్యార్థులకు సర్టిఫికేట్ లు అందజేసారు అనంతరం ప్రోజెక్ట్ డైరెక్టర్ వై. సునంద మాట్లాడుతూ ప్రతీ వాళ్ళు పిల్లన్ని కాన్వెంట్ కన్నా అంగన్వాడి కేంద్రాలలోను, గవర్నమెంట్ స్కూల్ లలో పిల్లలని జాయిన్ చెయాలని, అదే వాళ్ళని కాన్వెంట్ జాయిన్ చేస్తే డబ్బు ఖర్చు ఎక్కువగా వుంటాదని అందుకే అన్నారు. జోనల్ కమీషనర్ సిహెచ్ గోవిందరావు మాట్లాడుతూ ప్రతి వాళ్ళు పిల్లన్ని చదివించు కోవాలి అన్ని స్కూల్ లలో, అంగన్వాడి కేంద్రాల్లో ప్రభుత్వం ద్వారా అన్ని సౌకర్యాలు కలిపిస్తున్నాము వాటిని అందరూ ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో సూపర్ వైజేర్ జాన్సీ, ఐ.సి.డి.ఎస్. ప్రోజెక్ట్ ఆఫీసర్ జీ.క్రిష్ణవేణి,జిల్లా అధికారిని గ్రేస్ అంగన్వాడి టీచర్స్ పాల్గొన్నారు.

**IN THE HONOURABLE COURT OF ELEVENTH ADDITIONAL DISTRICT JUDGE AT VISAKHAPATNAM.**
**I.A.314 OF 2018 IN A.S.NO.160 OF 2018**
**Between :**
**Smt.Dadi Bhanu**
**...Counter Claimant-First Defendant-Appellant**
**And**
**1)Sri Kolli Venkata Rao ...Plaintiff-Respondent**
**2)Smt. Kotyada Sarojini ...Second Defendant-Respondent**
**To**
**R2**
**Smt.Kotyada Sarojini, Wife of Maradajagannadha Rao, Hindu, aged 63 years, residing at Door No.34-29-26, Gnanapuram, Visakhapatnam.**

Please take notice that the above application, as you are avoiding to receive Summons, the Honourable Court ordered publication in this paper by way of notice to you under Order-5 Rule-20 of C.P.C. The matter is posted for your appearance in person or through duly instructed Advocate at **10.30 A.M.** on **27-06-2019.** If you fail to attend, the matter will be disposed of by the Honourable Court according to Law without any further notice to you.

**M/s LANKA VENKATESWARLU & Co.,**
**Sri LANKA JAGANNADHAM**
**Advocates**
**17- Rajendra Nagar,**
**Visakhapatnam- 530 016.**

**IN THE HONOURABLE COURT OF ELEVENTH ADDITIONAL DISTRICT JUDGE AT VISAKHAPATNAM.**
**A.S.NO.160 OF 2018**
**Between :**
**Smt.Dadi Bhanu**
**...Counter Claimant-First Defendant-Appellant**
**And**
**1)Sri Kolli Venkata Rao ...Plaintiff-Respondent**
**2)Smt. Kotyada Sarojini ...Second Defendant-Respondent**
**To**
**R2**
**Smt.Kotyada Sarojini, Wife of Maradajagannadha Rao, Hindu, aged 63 years, residing at Door No.34-29-26, Gnanapuram, Visakhapatnam.**

Please take notice that the above application, as you are avoiding to receive Summons, the Honourable Court ordered publication in this paper by way of notice to you under Order-5 Rule-20 of C.P.C. The matter is posted for your appearance in person or through duly instructed Advocate at **10.30 A.M.** on **27-06-2019.** If you fail to attend, the matter will be disposed of by the Honourable Court according to Law without any further notice to you.

**M/s LANKA VENKATESWARLU & Co.,**
**Sri LANKA JAGANNADHAM**
**Advocates**
**17- Rajendra Nagar,**
**Visakhapatnam- 530 016.**

**BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT VISAKHAPATNAM**
**Dispute. No. 238 / 2018**
**BETWEEN:**
**M/s.Kapil Chits (Kosta) Pvt. Ltd,**
**Vizag Branch, Visakhapatnam ... Disputant**
**AND**
**Sri. M.Srinivasa Rao & Others ...Opponents**
**OP-2 : Koneti Durga Prasad, S/o. Chinna, Hindu, Aged 40 years, R/o. D.No.7-28, Indrapalem, Kakinada, East Godavari (District).**
**OP-4 : Nukala Prudhvi Raju, S/o. Venkata Rao, Hindu, Aged 52 years, R/o. D.No.40-54-8, Sanjeevayya Colony, Thatichetlapalem Junction, Visakhapatnam-530024.**

**NOTICE**

Please take notice that the above named Disputant has instituted the above Dispute against for you recovery of Dispute amount with subsequent interest and costs, and theHonourable Court order notice to you through this publication. Hence you are here by Noticed to appear in the above court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the above Dispute on **06-06-2019 at 11.00 A.M** in default of your appereance on that day the Dispute will be heard and determined in your absence.

**Adjournment Date : 06-06-2019**

**Sri. A.VENKATESWARA RAO,**
**& Sri.P.SATYANARAYANA,**
**ADVOCATES,**
**VISAKHAPATNAM.**

## నూకాంభిక ఆలయంలో
# శంకరాచార్యుల జయంతి



అనకాపల్లి : నూకాంబిక అమ్మవారి ఆలయంలో గురువారం శంకరాచార్యుల జయంతి ఉత్సవాలు జరిగాయి. దేవాదాయ ధర్మాదాయ ఆదేశాల మేరకు ఈ ఉత్సవాలను నిర్వహించారు. ప్రత్యేక పూజలు జరిపారు. ఆలయ సహాయ కమీషనర్ సుజాత ఆధ్వర్యంలో ఈ వేడుకలను నిర్వహించారు. అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతీ ఒక్కరూ సేవాగుణం కల్గివుండాలి

## న్యాయమూర్తి శివకుమార్



గాజువాక: ప్రతీ ఒక్కరూ సేవా గుణం కల్గివుండాలని, తద్వారా సమాజంలో మంచి గుర్తింపు వస్తుందని గాజువాక 135వ అదనపు జిల్లా జడ్జి ఆర్.శివకుమార్ స్పష్టం చేసారు. గురువారం గాజువాక బార్ అసోసియోషన్ ఆద్వర్యంలో పాదచారుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేసారు. గాజువాక కోర్టు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఈ కార్య క్రమానికి న్యాయమూర్తి శివకుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఇటువంటి సమాజిక సంక్షేమం కోసం మంచి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. గాజువాక బార్ అసోషియోషన్ అద్యక్షులు లింగంపల్లి శ్రీనివాససత్యన్నారాయణ మాట్లాడుతూ అసోసియోషన్ ఆద్వర్యంలో ప్రతీ రోజు రెండువందల లీటర్ల మినరల్ వాటర్‌ను పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. అసోసియోషన్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అషోసియోషన్ ప్రతినిధులు రొయ్యవిశ్వనాధం, ఎం.శివపార్వతి, చిరంజీవి, పావని, గోడి రామకృష్ణసాహు, డేవిడ్‌రాజు, తులసీరమేష్, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

# సేవాకార్యక్రమాలలో ప్రతీ ఒక్కరూ ముందుండాలి మజ్జిమాలినాయుడు

సింథియా: సేవా కార్యక్రమాలలో ప్రతీ ఒక్కరూ ముందుండాలని, సామాజానికి తమ వంతు సహకారాన్ని అందించాలని జీవీయంసీ 49వ వార్డు తెదేపా ఉపాద్యక్షుడు మజ్జిమాలి నాయుడు సూచించారు. జీవీయంసీ 49వ వార్డు దుర్గానగర్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన పాల్గొని ప్రారంభించారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ ఎండలు మండుతున్నాయని పాదచారులకు, వాహనదారులకు ఉపశయనం కల్గించే విధంగా కార్యక్రమాలను చేపట్టవలసిన అవసరం ఎంతైన ఉందని అన్నారు. దుర్గానగర్‌తో పాటు, అల్లూరి సీతారామరాజుకాలనీ, గుడివాడ అప్పన్న కాలనీ వాసులకు ప్రధాన రహదారైన ఈ కూడలి గుండా అనేక మంది పాదచారులు, వాహనదారులు ప్రతీరోజూ రాకపోకలు చేస్తారని వారికి ఎండవేడిమి వలన పలు ఇబ్బందులను ఎదుర్కోంటున్నకారణంగా వారికి దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన నిర్వాహాకులకు ఆయన అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వార్డులో ఘనంగా గణబాబు జన్మదిన వేడుకలు



ములగాడ: పశ్చిమ నియోజకవర్గ సిట్టింగ్ ఎమ్మెల్యే గణబాబు 50వ జన్మదిన వేడుకల సందర్భంగా 48 వ వార్డు పరిధిలో గల ప్రకాష్ నగర్ తెలుగుదేశం కార్యాలయం నందు గురువారం వార్డు అధ్యక్షులు కోరిబిల్లి రాము ఆధ్వర్యములో ఈ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మార్కెట్ యార్డ్ కమిటీ సభ్యులు కే.వి జిలానీ పాల్గొని కేకును కట్ చేసి అందరికీ పంచిపెట్టారు అనంతరం జిలాని మాట్లాడుతూ పారిశ్రామిక ప్రాంతంలో ఎనలేని అభివృద్ధిని సంక్షేమ పథకాలను ప్రజలకు అందించారని మరల పార్టీ అధికారంలోకి వస్తే ఇంకా ఎన్నో సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతాయని అన్నారు ఇదేవిధంగా వార్డు అధ్యక్షులు కోరిబిల్లి రాము మాట్లాడుతూ నీతి నిజాయితీ రాజకీయాలకు నిలువెత్తు సాక్ష్యం గణబాబు అని ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో క్షేమంగా ఉండాలంటూ ఆయన ఇంకా ప్రజలకు ఎన్నో సేవలు చేసే విధంగా మంచి శక్తిని భగవంతుడు ఇవ్వాలని కోరుకుంటూ మీకు మా హార్దిక జన్మదిన శుభాకాంక్షలు అని తెలియజేశారు ఇదేవిధంగా 49 వార్డు అధ్యక్షులు మజ్జి సోమేశ్ ఆధ్వర్యంలో కేకును కట్ చేసి అందరికీ పంచిపెట్టారు అనంతరం స్థానిక మహిళలకు ఆయన చేతుల మీదుగా చీరల పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి నీలపు జోగిబాబు కోటా కృష్ణ ఉరుకుటి పైడిరాజు శ్రీలక్ష్మినత్తిబాబువమూగినవార్యనారాయుణ హరిబాబు కృష్ణ అది చిన్నారి కేత శ్రీను మరియు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# సీనియర్ జర్నలిస్టు బి.ఎస్.రాజు 50 సంవత్సరాల వివాహ వార్షికోత్సవం

అమలాపురం : సీనియర్ పాత్రికేయుడు,రచయిత,కవి బి.ఎస్ రాజు "50"వసంతాల వివాహవార్షికోత్సవం స్దానిక కొండారెడ్డివీధిలో గల శ్రీలక్ష్మినిలయంలో ఘనంగా జరిగింది.

తోలిత బి.ఎస్.రాజు సత్యవతి దంపతులు శివుడు,షిర్డిబాల లక్ష్మీగణపతి లకు పూజలు నిర్వహించారు. అనంతరం ఎ.పి స్టేట్ టెకనాలజీ కార్పోరేషన్ మాజీ డైరెక్టర్ వంకాయల రాఘవరావు రాజు దంపతులను నూతన వస్త్రాలతో సన్మానించారు.రాజు జేష్ఠ కుమారుడు జగన్నాదరాజు, జయలక్ష్మీ దంపతులు.బి.వి.సి ఇంజనీరింగ్‌కళాశాల అసోసియాట్ ప్రొఫిసర్ డా . శ్రీపాద రామకృష్ణ, సమాజసేవారత్న అంకం రంగారావు,రాష్ట్ర జర్నలిస్టు సంఘం ఉపాధ్యక్షులు గారపాటి నాగేశ్వరరావు, రుద్రరాజు కృష్ణరాజు, కుమారి దంపతులు, ఇందరారాగీ, బి.సతీష్,సాయిసుఖన్య తదితరలు రాజు దంపతులను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రారంభమైన ఆసెట్ పరీక్షలు

- ■ ఆసెట్‌కు 85.18, ఆఈట్‌కు 87.30 శాతం హాజరు
- ■ పరీక్ష కేంద్రాలు పరిశీలించిన వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు



ఆంధ్ర విశ్వకళాపరిషత్: ఆంధ్ర విశ్వ విద్యాలయం, అనుబంధ కళాశాలల్లో పీజీ, సమీకృత ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే ఆసెట్, ఆఈట్ ప్రవేశ పరీక్షలు గురువారం ఉదయం ప్రారంభం అయ్యాయి. తొలిరోజున ఉదయం 9 గంటలకు ఫిజికల్ సైన్స్, ఎంకాం, బిఎఫ్ఏ కోర్సులకు, ఉదయం 11.30 గంటలకు జియాలజీ, స్టాటస్టిక్స్, ఇంగ్లీషు, మద్యాహ్నం 2.30 గంటల నుంచి తెలుగు, ఎంహెచ్ఆర్ఎం, ఆరేళ్ల సమీకృత ఇంజనీరింగ్ కోర్సులకు పరీక్షలు నిర్వహించారు.

ఈ పరీక్ష కేంద్రాలను వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు పరిశీలించారు. పరీక్షల నిర్వహణపట్ల వీసీ సంతృప్తి వ్యక్తం చేశారు. వీసీ వెంట ప్రవేశాల సంచాలకులు ఆచార్య నిమ్మ వెంకట రావు తదితరులు ఉన్నారు. ఆసెట్‌కు 85.18, ఆఈట్‌కు 87.30 హాజరు నమోదయ్యింది.

రాష్ట్ర వ్యాప్తంగా శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, కాకినాడ, రాజమండ్రి, ఏలూరు, విజయవాడ, గుంటూరు నగరాలలోని 14 పరీక్ష కేంద్రాల్లో పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఆసెట్‌కు 19214, ఆఈట్‌కు 3191 మంది దరఖాస్తు చేసుకున్నారు.

**నేటి పరీక్షల వివరాలు....**

10వ తేదీ ఉదయం 9.30 గంటలకు సమీకృత జియాలజీ, అప్లయిడ్ కెమిస్ట్రీ, హ్యూమానిటీస్ సోషల్ సైన్స్, ఉదయం 11.30 గంటలకు లైఫ్‌సైన్స్, మేథమెటికల్ సైన్సెస్, మద్యాహ్నం 2.30 గంటలకు కెమికల్ సైన్సెస్,ఎకనామిక్స్ కోర్సులకు ప్రవేశ పరీక్షను నిర్వహిస్తారు.

విశాఖ నగరంలో ఏయూ మహిళా ఇంజనీరింగ్ కళాశాల, గాయిత్రి విద్యాపరిషత్ డిగ్రీ కళాశాల, డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కళాశాల, ఆంధ్రవిశ్వవిద్యాలయం ఎంబిఏ అనెక్సర్ భవనం, ఏయూ ఆర్ట్స్ కళాశాల భవనాలలో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ప్రవేశాలం సంచాలకులు ఆచార్య నిమ్మ వెంకట రావు తెలిపారు.

## 11, 12 తేదీలలో దోమకాటు వ్యాధులు అరికట్టడానికి నగర వ్యాప్త స్పెషల్ సర్వయిలెన్స్

- కమిషనర్ హరినారాయణన్

విశాఖపట్నం : జివియంసి పరిధిలోని అన్ని జోన్లకు చెందిన 5.95 లక్షల గృహాలను పరిశీలించి ఏంటి లార్వెల్, సర్వయిలెన్స్ నిర్వహించడం ద్వారా దోమల ఉత్పత్తి, నివారణపై స్పెషల్ డ్రైవ్‌ను మే నెల 11 వ తేది శనివారం, 12 వ తేది ఆదివారంలలో నిర్వహించనున్నట్లు కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. అధికారులు, జివియంసి సిబ్బంది, స్వయం సహాయ సంఘాల సభ్యులు, మలేరియా సిబ్బంది సీజనల్ వర్కర్లు సూపర్‌వైజర్లు ప్రతి ఇంటిని సందర్శించి దోమలపై దండయాత్ర చేపట్టాలని ఆదేశించారు.

దోమల ఉత్పత్తి కేంద్రాలు, ఇంటిలోపల, షేడ్‌లపైన, ఇంటి పై కప్పులను, మురుగు నీరు నిల్వ కేంద్రాలను పరిశీలించి ప్రజలను చైతన్యవంతం చేయాలని కోరారు. జ్వరాలు, దోమలపై ముద్రించిన స్టిక్కర్ అతికించడం, కరపత్రం అందజేయాలని సూచించారు. ఇంటిలో జ్వరం కేసులుంటే నమోదు చేసి రక్త పరీక్షలకు పంపించాలని కోరారు. ఒక్కో వ్యక్తి ఒకరోజులో ఉదయం 7 గంటల నుండి రాత్రి 6 గంటల వరకు 60 గృహాలను తనిఖీ చేయాలని పేర్కొన్నారు.

ప్రతి ఇంటిని పరిశీలించడానికి 4932 మంది సిబ్బందితో బాటు అధికారులు పర్యవేక్షిస్తారని వెల్లడించారు. కావున శనివారం, ఆదివారం స్పెషల్ సర్వయిలెన్స్ డ్రైవ్‌ను నిర్వహించి జ్వరరహిత నగరంగా, దోమల రహిత నగరంగా విశాఖను తీర్చిదిద్దాలని కోరారు. స్పెషల్ డ్రైవ్ కోసం ఇంటింటికి వచ్చిన మలేరియా సిబ్బందికి ప్రజలు సహకరించి దోమల వ్యాప్తి నివారణకు సహకరించాలని ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# శ్రీకృష్ణ గీతాప్రచార సమాజ నూతన కార్యవర్గం ఎన్నిక

అమలాపురం : తటవర్తి వారివీధిలోని శ్రీకృష్ఠ మందిర గీతాప్రాచార సమాజ నూతన కార్యవర్గం ఏఆర్పడింది.అధ్యక్షునిగా నూలు రమేష్,కార్యదర్శిగా నందిపాటి శ్రీను,కోశాధికారిగా సూలు రాజు,కార్యవర్గసభ్యడుగా నూలు కృష్ణ,నూలు సూర్య శ్రీ,లతోపాటు మరికొందరిని ఎన్నుకోన్నారు.ఈసందర్బంగా కార్యదర్వి నందిపాటి శ్రీను మాట్లాడుతూ కలియుగంలో దైవనామస్మరనం చేయడం బగవంతునికి ప్రీతి పాత్రులు కాగలరని శ్రీకృష్ణ మందిరంలో జరిగే కార్యక్రామాలతోపాటు, గీతా జయంతిని ఘనంగా నిర్వహించి అందరి సహకారంతో ఆలయ అభివృద్ధి పాటుపడాతామని తెలిపారు.నూతనంగా ఏర్పాడిన కార్యవర్గన్ని తూర్పుగోదావరి జిల్లా ఆర్యవైశ్య సంఘ ఉపాధ్యక్షులు వరదాసూరిబాబు అభినందించారు.

ఈసందర్భంగా సూరిబాబు మాట్లాడుతూ నూతన కార్యవర్గం ఆద్వర్యంలో జరగబోవు శ్రీకృష్ణ మందిరం అభివృద్ధికి తమవంతు సహాయసహకారాలు అందిస్తామని తెలియచేసారు.

# ఘనంగా ఆదిశంకరాచార్య జయంతి ఉత్సవం



బురుజుపేట : శ్రీ ఆది శంకరాచార్య జయంతి ఉత్సవం వికారి నామ సంవత్సర పంచాంగము ప్రకారం గురువారం ధర్మ సంస్థాపనాచార్యులు జగద్గురు శ్రీ ఆదిశంకరాచార్యులు వారి జన్మదినం పురస్కరించుకొని వైదిక సాంప్రదాయక వైభవం ప్రతిభింభించే విధంగా జరిపించమని దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆదేశముల ప్రకారం శ్రీ కనకమహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానంలో త్రిమతాచార్య శ్రీ ఆది శంకరాచార్య జయంతి వైభవంగా నిర్వహించుట జరిగినది.

ఈ సందర్భం గా గురువారం ఉదయం శ్రీ ఆది శంకరాచార్యులవారికి శ్రీ ఆచార్య అష్టోత్తరము, పూజ చేసి తదనంతరము తీర్థ ప్రసాద వినియోగము చేయుట జరిగినది.

ఈ కార్యక్రమములో దేవస్థానం సహాయ కార్యనిర్వాహణాధికారి వి. రాంబాబు, ఎస్ సూర్యకుమారి, పర్యవేక్షకులు ఎన్.వి.వి.ఎస్.ఎస్.ఏ.ఎన్. రాజు ధర్మకర్తలండలి సభ్యులు బి. సత్యరూపవాణి, జి. సత్యవతి, వేదపండితులు, అర్చకులు మరియు భక్తులు పాల్గొన్నారు.

# ప్రణాళికా బద్ధంగా ప్లాస్టిక్ నిర్మూలన

## - అదనపు కమిషనర్ (జనరల్) జివివియస్ మూర్తి



విశాఖపట్నం : ప్రణాళికా బద్ధంగా ప్లాస్టిక్ నిర్లూన సాధ్యపడుతుందని జివియంసి అదనపు కమిషనర్ (జనరల్) జివివియస్ మూర్తి పేర్కొన్నారు. కాన్ఫరెన్స్ హాలులో ఎక్స్‌టెండెండ్ ప్రొడ్యూసర్ రెస్పన్సిబిలిటీ (ఇ.పి.ఆర్) ను ప్లాస్టిక్ మ్యానుఫ్యాక్చర్, ప్రొడ్యూసర్స్, బ్రాండ్ ఓనర్స్, రీసైక్లర్స్‌తో పొల్యూషన్ బోర్డ్ భాగస్వామ్యంతో గురువారం సమావేశం నిర్వహించారు.

ప్రతి పౌరుడు భాగస్వాములైననాడే కాలుష్యరహిత నగరంగా రూపొందుతుందని అభిప్రాయపడ్డారు. 0.50 కంటే తక్కువ మైక్రాన్ల మందం గల ప్లాస్టిక్ కవర్ల పై నిషేధం ఉందని పేర్కొన్నారు. 0.50 మైక్రాన్ల కంటే ఎక్కువ మందం కలిగిన కవర్లను బ్రాండెండ్, ప్రింటెడ్‌తో కూడిన వివరాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్లాస్టిక్ సంచులు బదులు ప్రత్యామ్నాయంగా గుడ్డ సంచులు, కవర్లు వినియోగించాలని పేర్కొన్నారు.

ఇ.పి.ఆర్ కార్యాచరణను రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని కోరారు. మరల మే 19 వ తేదీన ఈ అంశంపై సమావేశం నిర్వహిస్తారని తెలిపారు. ఏపి పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఇంజనీర్ లక్ష్మీనారాయణ, సి.యం.ఓ.హెచ్, డా.ఏ.హేమంత్, ఏ.ఇ శ్రీనివాస్‌లు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌ద్వారా 2016 ప్లాస్టిక్ మేనేజిమెంట్ రూల్సు, 2018 రూల్సుకు సవరణల గురించి ప్రసంగించారు. ప్లాస్టిక్ ఉత్పత్తి వినియోగదారులను చైతన్యవంతం చేయాలని పేర్కొన్నారు. జివియంసి పొల్యూషన్ కంట్రోల్ బోర్డుకు సహకరించి కాలుష్య రహిత నగరంగా తీర్చిదిద్దడంలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వివిధ ప్లాస్టిక్ ఉత్పత్తి, వినియోగ రీటెయిలర్స్ తదితరులు పాల్గొన్నారు.

# షిరిడి సాయి ఆలయంలో అన్న సమారాధన



అక్కయ్యపాలెం : 32 వ వార్డు అక్కయ్యపాలెం,పాల బూత్ సెంటర్, శ్రీ షిరిడి సాయి బాబా ఆలయం వద్ద అన్నసమారదన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశాఖ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ కె.కె.రాజు గారు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో బాణాల శ్రీను,పోతు సత్యనారాయణ,కొణతాల రేవతిరావు,విజయ రెడ్డి,32 వార్డు అధ్యక్షులు కె.వి.బాబా,12 వ వార్డు అధ్యక్షులు ముత్యం సూర్యారావు, సింగంపల్లి. దేముడు,జి.రవిబాబు,అమ్మాజీ, ఆలయ కమిటీ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# మే 23 తర్వాత కేంద్రంలో భాజపాయేతర ప్రభుత్వమే ఖాయం

## - ఎన్నికల్లో పారదర్శకత కోసమే పోటీచేస్తాం - ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు

కోల్‌కతా: ఈ నెల 23న వెల్లడికానున్న ఎన్నికల ఫలితాల్లో భాజపా ఓటమిని చవిచూడ బోతోందని తెదేపా జాతీయ అధ్యక్షుడు, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. మే 23 తర్వాత కేంద్రంలో భాజపా యేతర ప్రభుత్వం రావడం ఖాయమన్నారు. తృణమూల్ కాంగ్రెస్‌కు మద్దతుగా బెంగాల్‌లో రెండు రోజుల పాటు పర్యటనకు వెళ్లిన చంద్రబాబు తొలిరోజు ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బెంగాల్ అభివృద్ధి కోసం తృణమూల్ కాంగ్రెస్‌కు ప్రజలంతా మద్దతివ్వాలని విజ్ఞప్తి చేశారు. పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీని బెంగాల్ టైగర్‌తో పోల్చిన చంద్రబాబు..

భాజపాయేతర ప్రభుత్వంలో ఆమె కీలక పాత్ర పోషిస్తారన్నారు. తామంతా ఆ పార్టీకి మద్దతుగా ఉన్నామన్నారు. ఎన్నికల్లో పారదర్శకత కోసమే తాము పోరాటం చేస్తున్నామని, 50శాతం వీవీప్యాట్ స్లిప్పులు లెక్కించాలని ఈసీఐని కోరుతున్నామని ఈ సందర్భంగా తెలిపారు. ఓటు వేశాక అందరూ వీవీప్యాట్ స్లిప్‌ని సరిచూసుకోవాలన్నారు.

# నేటి నుండి 'వెంకన్న' వజ్రోత్సవాలు

కాకినాడ : కాకినాడ వెంకట్ నగర్‌లో గల వెంకటేశ్వర స్వామి దేవాలయం నిర్మాణమై50సం॥లు పూర్తిచేసుకున్న సందర్భంగా 'వెంకన్న' స్వర్ణోత్సవ వేడుకలు శుక్రవారం నుండి ఈనెల 16వ తేదీ వరకు స్వామివారి ఆలయ ప్రాంగణంలో నిర్వహించడం జరుగుతుందని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త ,ఛైర్మన్ జ్యోతుల సీతారామ మూర్తిక కార్యనిర్వహణాధికారి వెంకట రాయచౌదరి తెలిపారు.

ఈ మేరకు గురువారం ఆలయ ప్రాంగణంలో స్వర్ణోత్సవ ఆహ్వానశుభ పత్రికను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాత జ్యోతుల చిన వెంకటరావు వారి సొంత స్థలంలో భక్తుల సహకారంతో1968లో స్వామివారి దేవాలయాన్ని నిర్మించడం జరిగిందన్నారు.ఆలయ నిర్మాణం 50 సం॥లు పూర్తి చేసుకున్న సందర్భంగా స్వర్ణోత్సవ వేడుకలలో భాగంగా ప్రత్యేక కార్యక్రమాలుఆలయ అర్చకులు పొందూరి గోవిందాచార్యుల పర్యావేక్షణలో నిర్వహించడం జరుగుతుందన్నారు.

10వ తేదీ శుక్రవారం సాయంత్రం 6 గం౹7లకు విష్వక్సేన పూజ,పుణ్యాహవాచన, దీక్షాధారణ,అంకురార్పణ,అగ్ని ప్రతిష్ట జరుగుతుందాన్నారు.

11వ తేదీనుదయం 9గం౹7లకు ధ్వజారోహణ శ్రీ స్వామివారి దివ్య కళ్యాణ మహోత్సవం,12వ తేదీ ఆదివారం సాయంత్రం 6గం॥లనుండి గరుడవాహన సేవ,13నసాయంత్రం6-30లకు సదస్యం,14న సాయంత్రం 6గం॥లకు అన్నమాచార్య సంకీర్తనల సంగీత నీరానం,15న ఉదయం8-30ని॥లకుపూర్ణాహుతి, సాయంత్రం6గం॥లకు అన్నమాచార్య సంకీర్తన సంగీత నీరాజనం,16నరాత్రి 7గం౹7లనుండి శ్రీపుష్ఫయాగం జరుగుతుందన్నారు.భక్తులందరూ విచ్చేసితిలకించి

# ఘనంగా దుర్గాలమ్మ పండుగ



పరవాడ: కట్టవానిపాలెంప్రజలఅరాద్య దేవ తైన శ్రీశ్రీశ్రీ దుర్గాలమ్మ పండుగ అంగరంగ వైభవంగా జరిగింది.భక్తులు వేకువ జామునుండి అమ్మవారినిదర్శించుకొని, అమ్మ వారి తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. అనకాపల్లి మార్కెట్ మాజీవైస్ చైర్మన్ కన్నూరు వెంకటరమణ, పరవాడ మండల తాణాం గ్రామంఎంపిటిసి సభ్యులు కన్నూరుదేవి అమ్మవారిని దర్శించు కుని ప్రత్యేకపూజలు చేశారు. అనంతరము సాయంత్రము ఏర్పాటు చేసిన పలు సంస్కృతి కార్యక్రమాలు ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్య క్రమంలో భక్తులు, గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఈనెల 18న బుద్ధ పూర్ణిమ మహాసభ



విశాఖపట్నం : బుద్ధ పూర్ణిమను పురస్క రించుకుని ఈనెల 18న మహోత్సవ సభ నిర్వహించనున్నట్లు ఆంధ్ర బౌద్ధ భిక్షువు దమ్మనంద బంతేజీ, సొసైటీ అధ్యక్షుడు బోర వేణుగోపాల్ గౌతమ్ అన్నారు. ఎన్ఏడీ జంక్షన్‌లోని ఎన్ఎస్‌టీఎల్ మెయిన్ గేట్ ఎదు రుగా సంజీవయ్య నగర్‌లో గురు వారం 2563వ మహాసభ నిర్వహిస్తున్నామన్నారు. వీజేఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. ఎన్ఏడీ జంక్షన్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం నుంచి సభా వేదిక వరకు శాంతిర్యాలీ నిర్వహించనున్నట్లు చెప్పారు. బొజ్జన్నకొండను పరీక్షించాలని కోరుతూ ఈ నెల 23 తర్వాత ధర్నా నిర్వహిస్తున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో ఈర్ల వెంకటరావు, మాటూరి శ్రీనివాసరావు, ఎస్.రామకృష్ణ పాల్గొన్నారు.

## దొంగతనాలపై అప్రమత్తం ఉండాలి

రోలుగుంట : వేసవిలో దొంగతనాలు ఎక్కువగా జరిగే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రోలుగుంట ఎస్సై ఉమామహేశ్వరరావు సూచించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గ్రామాల్లో అపరిచిత వ్యక్తులపై అనుమానం కలిగితే పోలీసులకు తెలియజేయాలన్నారు. వేసవిలోనే ఎక్కువగా ఇళ్లల్లో దొంగతనాలు జరుగుతున్నాయని, ఎవరైనా కుటుంబంతో విహారయాత్రలకు వెళ్లినప్పుడు ముందుగా తమకు సమాచారం అందిస్తే ఆ ప్రాంతంలో నిఘా ఏర్పాటు చేస్తామని చెప్పారు

## పశువుల కొట్లాలలో మధ్యలో వచ్చిన వ్యక్తి మృతి

కొయ్యూరు : మండలంలో అంతాడ గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ కొర్రా పోతురాజు(38) పశువులు దెబ్బలాగుకుంటూ ఇతనికి పడటంతో మృతి చెందాడు. గురువారం పొలంలోకి వెళ్తుండగా దారిలో పశువులు దెబ్బలాడుకూంట ఇతనిపై పడటంతో తీవ్ర గాయాలతో కేడిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకు వెళ్తుండగా మృతి చెందాడు. పోతురాజుని పోస్టుమార్టం నిమిత్తం నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తీసుకువెళ్లారు.

# ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

### డీఆర్వో కె.నరేంద్రప్రసాద్

శ్రీకాకుళం : ఇంటర్మీడియట్ అడ్వాన్సుడ్ సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని డీఆర్వో కె.నరేంద్రప్రసాద్ ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలోని సమావేశమందిరంలో అధికారులతో పరీక్షల నిర్వహణపై బుధవారం సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా చూడాలని, వేసవి ద ృష్ట్యా విద్యుత్తు సరఫరాకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. పరీక్షా కేంద్రాల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మందులు అందుబాటులో ఉంచాలన్నారు. పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించేందుకు కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. పరీక్షలు రెండు పూటలా ఉంటాయని, ప్రథమ సంవత్సరానికి ఉదయం, ద్వితీయ సంవత్సరానికి మధ్యాహ్నం ఉంటుందని పేర్కొన్నారు.

ఆర్ఐవో డి.శ్యామలరావు మాట్లాడుతూ ఈ నెల 14 నుంచి 22వ తేదీ వరకు పరీక్షలు జరుగుతాయన్నారు. 14వ తేదీ నుంచి 20వ తేదీ వరకు ఆయా కేంద్రాల్లో పరీక్షలు జరుగుతాయని.. 21, 22 తేదీల్లో మాత్రం శ్రీకాకుళం నగరంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, చైతన్యకో-ఆపరేటివ్ కళాశాలల్లో మాత్రమే జరుగు తాయన్నారు. విద్యార్థులు పరీక్ష సమయానికి అర గంట ముందు రావాలని సూచించారు. సమావేశంలో డీవీఈవో బి.హరి ప్రసాదరావు, అదనపు డీఎంహెచ్‌వో కృష్ణమోహన్, ఆర్‌టీసీ పీఆర్‌వె బి.ఎల్.పి.రావు, హైపవర్ కమిటీ ప్రతినిధి కె.ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలను వాయిదా వేయండి : ఉత్తమ్

హైదరాబాద్: తెలంగాణలో స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీ ఎన్నికలను వాయిదా వేయాలని టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్ రెడ్డి కేంద్ర ఎన్నికల సంఘాన్ని కోరారు. ఈ మేరకు సీఈసీ సునీల్ అరోడాకు లేఖ రాశారు. ఈ విషయంపై బుధవారమే ఏఐసీసీ అధికార ప్రతినిధి దాసోజు శ్రవణ్ ద్వారా కేంద్ర ఎన్నికల కమిషన్‌కు విన్నవించిన ఉత్తమ్.. తాజాగా మరో లేఖ రాశారు. ఇప్పటి వరకు స్థానిక సంస్థల ఓటర్ల జాబితా అందుబాటులో లేదని.. అయినా రంగారెడ్డి, నల్గొండ, వరంగల్ జిల్లాల స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలకు తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ రజత్‌కుమార్ ప్రకటన విడుదల చేశారని వివరించారు. ఓటర్ల జాబితా లేకుండా ఎన్నికల నిర్వహణ సాధ్యం కాదని ఉత్తమ్ అన్నారు.









# చిత్రభాను




# మహర్షి రివ్యూ..

స్టార్ ఇమేజ్‌కు సామాజిక అంశాల్ని జోడించి సినిమాలు తీస్తే అవి జనబాహుళ్యానికి విస్తృతంగా చేరువవుతాయి. ఇటీవల కాలంలో అన్ని భాషల అగ్ర కథానాయకులు ఇదే పంథాలో కథాంశాల్ని ఎంచుకుంటూ ప్రేక్షకుల్ని మెప్పిస్తున్నారు. సమాజాన్ని ప్రభావితం చేస్తూ పరిష్కారకోసం ఎదురుచూస్తున్న సమస్యలు ఇప్పుడు వెండితెరపై చక్కటి కథావస్తులవుతున్నాయి. ఈ కోవలోనే మహర్షి చిత్రానికి సామాజిక సందేశం మేళవించిన కథను ఎంచుకున్నారు దర్శకుడు వంశీపైడిపల్లి. అగ్ర కథానాయకుల్లో ఒకరైన మహేష్‌బాబుకు 25వ చిత్రమిదికావడం ప్రాధాన్యతను సంతరించుకుంది. కెరీర్‌లో మైలురాయివంటి ఈ సినిమా కోసం మహేష్‌బాబు దాదాపు ఏడాదిన్నర పాటు శ్రమించారు. నా సినీ ప్రయాణంలో అత్యుత్తమ కథ ఇది.

ప్రతి ఒక్కరి హృదయాల్ని స్పృశిస్తుంది అని ప్రచార కార్యక్రమంలో మహేష్‌బాబు విశ్వాసాన్ని ప్రకటించడంతో ఈ సినిమాపై అభిమానుల్లో అంచనాలు ఆకాశాన్నంటాయి. ప్రేక్షకుల ఆకాంక్షలకు మించి ఈ సినిమాను ఉంటుందని నిర్మాతల్లో ఒకరైన దిల్‌రాజు కూడా గట్టి నమ్మకాల్ని వెలిబుచ్చడంతో మహర్షి సినిమా కోసం ప్రతి ఒక్కరూ ఆసక్తిగా ఎదురుచూశారు. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 2000థియేటర్లలో ఈ చిత్రాన్ని విడుదల చేశారు. బాహుబలి సిరీస్ తర్వాత అత్యధిక థియేటర్లలో విడుదలవుతున్న చిత్రంగా మహర్షి తొలి అడుగులోనే సంచలనం సృష్టించింది. ఇలా ఎన్నో అంచనాల నడుమ ప్రేక్షకుల ముందుకొచ్చిన మహర్షి ప్రేక్షకుల్ని ఎంతవరకు మెప్పించాడు? సినిమాపై కథానాయకుడు మహేష్‌బాబు, దర్శకనిర్మాతలు పెట్టుకున్న అంచనాలన్నీ ఎంత వరకు నిజమయ్యాయి?..ఈ విషయాలన్నీ తెలుసుకోవాలంటే సమీక్షలోకి వెళ్లాల్సిందే..

**కథా సంగ్రహణం:**

జీవితంలో విజయమే పరమావధి అని, ప్రపంచాన్ని జయించాలనే ప్రగాఢమైన సంకల్పం ఉన్న యువకుడు రిషి (మహేష్‌బాబు). తన తండ్రి సత్యనారాయణ (ప్రకాష్‌రాజ్) మధ్యతరగతి జీవితంలో రాజీపడి పరాజితుడిగా మిగిలిపోయాడని భావిస్తుండే రిషి ఉన్నత శిఖరాల్ని అధిరోహించాలని ధ్యేయంగా పెట్టుకుంటాడు. విశాఖపట్నం ఐఐఈటీలో ఎం.టెక్‌లో జాయిన్ అవుతాడు. అక్కడ అతనికి రూమ్మేట్‌గా రవిశంకర్ (అల్లరి నరేష్), స్నేహితురాలిగా పూజా (పూజాహెగ్డే) పరిచయమవుతుంది. కాలేజీ పూర్తయిన అనంతరం తన తెలివితేటలతో అమెరికాలోని ప్రపంచశ్రేణి కంపెనీని సీఈఓ అవుతాడు రిషి. ఈ ప్రయాణంలో అతని కొన్ని అనూహ్య సంఘటనలు తారసపడతాయి. వాటివల్ల రిషిలో పరివర్తన వస్తుంది. విజయం అంటే ధనార్జనేకాదని, ప్రేమించిన వారి శ్రేయస్సును, సమాజ హితాన్నికాంక్షిచడమని తెలుసుకుంటాడు. తండ్రి మరణంతో కర్తవ్యోన్ముకుడై తిరిగి ఇండియాకు వస్తాడు. స్వదేశంలో రిషి ఏం చేశాడు? సాధారణ యువకుడిగా మొదలైన అతని ప్రస్థానం ఓ మహర్షిగా ఎలా మారింది? అందుకు దోహదం చేసిన వ్యక్తులెవరు? పరిస్థితులేమిటన్నదే మహర్షి చిత్ర కథ.

తాను నమ్మిన ఓ విలువ నుంచి మరో ఉన్నతమైన విలువ వరకు ఓ యువకుడు చేసే ప్రయాణమేమిటన్నదే స్థూలంగా మహర్షి చిత్ర కథ. ఇలాంటి ఫిలాసఫికల్ పాయింట్‌ను చక్కెర పూతవంటి కమర్షియల్ అంశాల మేళవింపుతో చెప్పే ప్రయత్నం చేశారు. రిషి జీవితంలో మూడుదశల్ని ప్రతిబింబిస్తూ కథను అల్లుకున్నారు. రిషి ఉపోద్ఘాత సన్నివేశాల్ని స్టైలిష్‌గా డిజైన్ చేశారు. ఆ తర్వాత ఫ్లాష్‌బ్యాక్‌లో రిషి అసలు కథమేమిటన్నది మొదలవుతుంది. తొలి అర్థభాగాన్ని కాలేజీ నేపథ్యంలో నడిపించారు. ఇందులో మహేష్‌బాబు, అల్లరి నరేష్, పూజాహెగ్డే మధ్య స్నేహాన్ని ఆవిష్కరించారు. ముగ్గురు మధ్య చక్కటి హాస్యాన్ని పండించారు. విజయమే లక్ష్యంగా సాగాలని తపించే యువకుడిగా ప్రథమార్థంలో రిషి పాత్రను చూపించారు. ఈ నేపథ్యంలో అతను చెప్పే సంభాషణలు స్ఫూర్తివంతంగా అనిపిస్తాయి. రిషి తన అసలు



ప్రయాణమేమిటో అని తెలుసుకోవడంతో తొలి అర్థభాగం ముగుస్తుంది.

తండ్రి మరణంతో రిషిలో పరివర్తన కలుగుతుంది. ఇక ద్వితీయార్థంలోని సన్నివేశాలు భావోద్వేగభరితంగా సాగాయి. గ్యాస్‌పైప్‌లైన్ ప్రాజెక్ట్ నెపంతో ఊరిని కబళించాలని చూసే కార్పొరేట్ శక్తుల దుర్మార్గానికి రిషి చలించిపోతాడు. అటు స్నేహితుడు రవి రుణం తీర్చుకోవడానికి, మరోవైపు ఊరిని రక్షించుకోవడానికి రిషి చేసే ప్రయత్నాలు ఎమోషనల్‌గా సాగాయి. ద్వితీయార్థంలో రైతు సమస్యలపై ఎక్కువగా దృష్టిపెట్టారు. అన్నదాత దుస్థితిని అర్థవంతమైన సన్నివేశాలు, సంభాషణలతో చెప్పే ప్రయత్నం చేశారు. ఊరి మేలు కోసం రిషి ఎంతవరకు పోరాటం చేశాడనే అంశాన్ని ఉద్వేగభరితంగా ఆవిష్కరించారు.

బలమైన సామాజిక సందేశం ఉన్న అంశాల్ని వాణిజ్యపరంగా చెప్పడమే మహర్షి కథలోని ప్రధానబలం. ఇందుకు మహేష్‌బాబు వంటి స్టార్ హీరో తోడవడంతో కథ ఆసక్తిగా సాగింది. అయితే మూడుగంటల నిడివికల సినిమా కావడంతో కొన్ని సన్నివేశాల్ని సాగతీశారనే భావన కలుగుతుంది. అమెరికాలో ఉన్న తన ఆఫీసును రిషి గ్రామంలో ఏర్పాటు చేసుకొని అక్కడి నుంచే కార్యకలాపాలు నిర్వహించడం ఏమాత్రం లాజిక్‌కు అందదు. కొన్ని పోరాటఘట్టాల్ని కూడా కథలో అనవసరంగా ఇరికించారనే ఫీల్ కలుగుతుంది. ద్వితీయార్థంలో కథాగమనమంతా ప్రేక్షకుడి ఊహకు అనుగుణంగానే సాగుతుంది.క్లైమాక్స్‌ను ఎలాంటి మలుపులు లేకుండా ముగించారు. కథాపరంగా కొన్ని సన్నివేశాలను కుదించి సినిమా నిడివి తగ్గిస్తే బాగుండేదనిపిస్తుంది.

సినిమాలో కొన్ని సంభాషణలు మెరిశాయి. ఈ సమాజంలో రైతు సానుభూతి చూపించే ఓ ఐటమ్‌గా మారిపోయాడు..వ్యవసాయమంటే ప్రకృతికి, మనిషికి మధ్య ఉండే గొప్ప అనుబంధం వంటి సంభాషణలు ఆలోచింపచేస్తాయి.క్లైమాక్స్ ముందు ఘట్టంలో రైతుల గురించి మహేష్‌బాబు చెప్పే సుదీర్ఘ సంభాషణలు హైలైట్‌గా నిలుస్తాయి. స్వార్థపరుడైన వ్యక్తి మొదలుకొని సమాజహితాన్ని కాంక్షించే వ్యక్తిగా కథానాయకుడి పరివర్తనను కన్విన్సింగ్‌గా ఆవిష్కరించారు. కథకు ఆయువుపట్టు అయిన మహేష్‌బాబు-అల్లరి నరేష్ ఎపిసోడ్‌ను మరింత భావోద్వేగభరితంగా చూపిస్తే బాగుండేదనే భావన కలుగుతుంది. ఇక కథానాయిక పూజాహెగ్డే ఎక్కువగా పాటల్లో గ్లామర్‌కే పరిమితమైపోయింది. అభినయపరంగా ఆమె పాత్రకు పెద్దగా స్కోప్ లేకుండా పోయింది.

ఇక నటనాపరంగా మహేష్‌బాబు మూడు పార్శ్యాలు కలిగిన రిషి పాత్రలో అద్భుతమై అభినయాన్ని కనబరిచాడు. ముఖ్యంగా రైతు సమస్యలపై పోరాటం చేసే యువకుడిగా అతని పాత్రలోని ఇంటెన్సిటీ ఆకట్టుకుంటుంది. మూడు కోణాలున్న తన పాత్రల్ని చాలా ఈజ్‌తో చేశాడు మహేష్‌బాబు. ఎప్పటిలాగానే తెరపై అందంగా కనిపించాడు. ఇక ఈ సినిమాలో ప్రత్యేకంగా ప్రస్తావించాల్సింది రవి పాత్రను పోషించిన అల్లరి నరేష్‌ను. శంభోశివశంభో, గమ్యం చిత్రాల్లో అల్లరి నరేష్ పోషించిన పాత్రలు ఎప్పటికీ గుర్తుండిపోతాయి.

మరోమారు అంతటి ప్రభావశీలమైన పాత్రను పోషించారు అల్లరి నరేష్. మంచి పాత్రలు లభిస్తే నటనాపరంగా తనకు తిరుగులేదని అల్లరి నరేష్ నిరూపించారు. రిషి తల్లిదండ్రులుగా ప్రకాష్‌రాజ్, జయసుధ తమ సహజసిద్ధమైన అభినయంతో మెప్పించారు. జగపతిబాబు విలన్‌గా ఓకే అనిపించారు. గత సినిమాల్లో మాదిరిగా పవర్‌ఫుల్ విలనిజం ప్రదర్శించే అవకాశం దక్కలేదు. కథానాయిక పూజాహెగ్డే తన అందచందాలతో ఆకట్టుకుంది. అభినయపరంగా తన పరిధిలో మెప్పించింది. అనన్య, వెన్నెల కిషోర్, పోసాని కృష్ణమురళి తమ పాత్రల పరిధుల మేరకు న్యాయం చేశారు.

దేవీశ్రీప్రసాద్ సంగీతం ఫర్వాలేదు. శ్రీమణి అర్థవంతమైన సాహిత్యాన్ని అందించాడు. కె.యు.మోహనన్ కెమెరా పనితనం బాగుంది. దర్శకుడు వంశీపైడిపల్లి చక్కటి సామాజిక సందేశం ఉన్న



ఇతివృత్తాన్ని ఎంచుకున్నారు.

మహేష్‌బాబు ఇమేజ్‌కు అనుగుణంగా కమర్షియల్ అంశాల మేళవింపుతో సినిమాను తీర్చిదిద్దాడు. అందరిని సంతృప్తిపరిచేలా కథను చెప్పే ప్రయత్నం చేశాడు. నిర్మాణపరంగా భారీతనం ఉట్టిపడింది. ముగ్గురు అగ్ర నిర్మాతలు తోడవడంతో ప్రతి ఫ్రేమ్‌లో రిచ్‌నెస్ కనిపించింది. మహర్షి సినిమాలో చెప్పాలనుకున్న సందేశం చాలా బాగుంది. అయితే ఈ తరహా ఇతివృత్తాల్ని గతంలో అనేక చిత్రాల్లో చర్చించడంతో కథాపరంగా కొత్తదనం కనిపించదు. మహేష్‌బాబు స్టార్‌ఇమేజ్, అత్యుత్తమ నిర్మాణ విలువలు ఈ సినిమాకు కొత్త శోభను తీసుకొచ్చాయి. అయితే వాణిజ్యపరంగా మహర్షి అనుకున్న లక్ష్యాన్ని చేరుతాడో లేదో తెలియాలంటే మాత్రం కొద్దిరోజులు వేచిచూడాల్సిందే.

# గీతం ఇంజనీరింగ్ అడ్మిషన్లకు విశేష స్పందన

## కౌన్సిలింగ్‌లో ఇతర రాష్ట్రాల విద్యార్థుల సందడి




సాగర్‌నగర్‌: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం విశాఖపట్నం, హైదరాబాద్, బెంగళూరు ప్రాంగణాలలో ఇంజనీరింగ్, ఫార్మశీ, ఆర్కిటెక్చర్ కోర్సులలో ప్రవేశానికి గాను నిర్వహిస్తున్న ఆన్‌లైన్ అడ్మిషన్ కౌన్సిలింగ్ గురువారం ప్రారంభం అయింది. విశాఖతో పాటు విజయవాడ, తిరుపతి, హైదరాబాద్, బెంగళూరులలో కౌన్సిలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయిడంతో విద్యార్థుల నుంచి అనుహ్య స్పందన లభించింది. వివిధ రాష్ట్రాల నుంచి విద్యార్థులు, తల్లి తండ్రుల పెద్ద ఎత్తున తరలిరావడంతో విశ్వవిద్యాలయం అధికారులు విస్తృత ఏర్పాట్లు చేశారు. మొదటి రోజు ఎస్.టి., ఎస్.సి, అభ్యర్థులకు, అంగవైకల్యం ఉన్న వారికి ఉదయం కౌన్సిలింగ్ నిర్వహించగా తరువాత ఆరువేల ర్యాంకు వరుకు ఓపెన్ కేటగిరిలో సీట్లను భర్తి చేశారు. ఈ ఏడాది ఇంజనీరింగ్ ప్రవేశ పరీక్షకు హాజరైన విద్యార్థులలో తొలిదశకు 18 వేల మంది విద్యార్థులకు మాత్రమే అనుమతించారు.వీరికి మే11 తేది వరకు కౌన్సిలింగ్ నిర్వహిస్తారు.ఇంటర్‌లో గ్రూపు సబ్జెక్టులో 60 శాతం మార్కులతో ఉత్తీర్ణులయిన విద్యార్థులకు మాత్రమే ప్రవేశాలు కల్పించారు.

**ప్రపంచ ర్యాంకింగ్‌పై గీతం దృష్టి**

**ఇన్‌చార్జి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ**

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం అంతర్జాతీయ ప్రమాణాలను సాధిస్తూ ప్రపంచ ర్యాంకింగ్ పై దృష్టి సారించిందని ఇన్‌ఛార్జి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ తెలిపారు.గ్యాట్ లో 10 వ ర్యాంకు సాధించిన విద్యార్థిని రాళ్ళబండి శిరిషకు అడ్మిషన్ పత్రాలను అందజేసారు. ఈ విద్యార్థినికి నాలుగేళ్ళు ఉచిత విద్య అంధిస్తామని ప్రకటించారు. ఏఐసిటిఇ (ఆలిండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్), ఫార్మశీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా , కౌన్సిల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ సంస్థల అనుమతితో విశాఖ, హైదరాబాద్, బెంగళూరు ప్రాంగణాలలో ఇంజనీరింగ్, ఫార్మశీ, ఆర్కిటెక్చర్ కోర్సులను నిర్వహిస్తున్నా మన్నారు.

ప్రతిభగల విద్యార్థులను ప్రొత్సహించడానికి రూ.30 కోట్ల మేర స్కాలర్‌షిప్‌లు మరియు ఫీజు రాయితీలను ఇస్తున్నట్లు తెలిపారు. గీతం ప్రవేశ పరీక్షతో పాటు జెఈఈ మెయిన్ పరీక్షలో ఆంధ్రా, తెలంగాణా ఎంసెట్‌లలో టాప్ ర్యాంకర్లకు నాలుగేళ్ళ పాటు ఉచిత విద్య అందిస్తామన్నారు.

బయోటెక్నాలజీ కోర్సులో ప్రవేశం పొందే విద్యార్థులకు ప్రత్యేకంగా ఏడాదికి రూ. 50వేల రుపాయల స్కాలర్‌షిప్‌ను ఫీజులో రాయితీగా అందించనున్నట్లు వెల్లడించారు.

కార్యక్రమంలో గీతం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.వి.జి.డి.బాలాజీ, గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.లక్ష్మీప్రసాద్, అడ్మిషన్ల డైరక్టర్ ప్రొఫెసర్ కె.నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న రాజ్యం జగనన్న సారధ్యం

## వైసీపీ తీర్థం పుచ్చుకున్న పలువురు మహిళా పారిశ్రామికవేత్తలు



డాబాగార్డెన్స్: వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్ల ఆకర్షితులై నగరంలోని వివిధ వ్యాపార, వాణిజ్య రంగాలకు చెందిన మహిళా పారిశ్రామికవేత్తలు, సంఘ సేవకులు గురువారం పెద్ద ఎత్తున పార్టీలో చేరారు . నగర సేవాదళ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం మద్దిలపాలెం పార్టీ కార్యాలయంలో గురువారం జరిగింది . ఈ సందర్భంగా పార్టీ నగర అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ నెల 23 ఎన్నికలలో రాష్ట్ర ప్రజలు వైఎస్ఆర్ పార్టీకే బ్రహ్మరథం పడతారేనేందకు ఉదహరణే గురువారం ప్రముఖ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు, పారిశ్రామిక వేత్తలు అదిక సంఖ్యలో పార్టీలో చేరారని వైసిపి నగర అధ్యక్షుడు వంశీకృష్ణ శ్రీనివాస్ అన్నారు. రాజన్న రాజ్యం జగనన్న సారద్యం అని స్పష్టం చేశారు. 24 వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగన్ మోహన్ రెడ్డి ప్రమాణస్వీకారం చేస్తారని అశాబావం వ్యక్తం చేశారు. చంద్రబాబు నాయుడు పాలనపై వ్యతిరేకత కారణంగా జగన్ మోహన్ రెడ్డి కి రాష్ట్ర ప్రజలు అదికారం ఇస్తారని తెలియజేసారు. రాష్ట్రంలో తుగ్లక్ పాలనకు చరమగీతం పాడేందుకు రాష్ట్ర ప్రజలు ఎదురు చూస్తున్నారు అని స్పష్టం చేసారు.

గురువారం పార్టీలో చేరిన ప్రముఖులలో సెయింట్ జోసెఫ్ నర్సింగ్ కాలేజీ చైర్మన్ డాక్టర్ రెడ్డి సునీత, ఆక్సఫర్డ్ ఇంటర్నేషనల్ స్కూల్ డైరెక్టర్ కళ్యాణి, జూనియర్ చాంబర్స్ వైస్ చైర్మన్ సాయి లక్ష్మి మామిడి, సిరీషా బోటిక్ అండ్ స్టూడియో మేనేజింగ్ డైరెక్టర్ శిరీష , క్వీన్స్ బోటెక్కి మేనేజింగ్ డైరెక్టర్ సునీత , సుజాత దేవి తదితరులు ఉన్నారు .ఈ కార్యక్రమంలో నగర ఎస్సి విభాగం అధ్యక్షులు బోని శివరామకృష్ణ, నాయకులు చక్ర శేఖర్ ,బాయిని సునీల్ ,రామ్మోహన్ ,చాందిని, విజె అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జోరుగా బెట్టింగ్....?

- కొరవడిన నిఘా..?
- కోట్లకు పడగలెత్తుతున్న బుకీలు..?
- లబోదిబోమంటున్న పందెంరాయుళ్ళు...?

గాజువాక: పారిశ్రామిక ప్రాంతంలోని ఎక్స్‌సర్వీస్ మెన్ కాలనీ లేబర్ జంక్షన్ క్రికెట్ బెట్టింగ్‌కు అడ్డాగా మారింది. క్రికెట్ మ్యాచ్‌లు ఏవైనా పందెం రాయుళ్ళ జోరుగా పందాలు కట్టేస్తున్నారు. ఐపియల్ టి 20మ్యాచ్‌ల ప్రారంభంతో కోట్ల రూపాయాలు చేతులు మారుతున్నాయి. పారిశ్రామిక ప్రాంతంలోని పెద్దఎత్తున శ్రీహరిపురం సైనికకాలనీ లేబర్ జంక్షన్ కేంద్రంగా యడ్లబండి సత్తన్న చాపకింద నీరులా గుట్టుచప్పుడు కాకుండా బెట్టింగ్ వ్యవహారాలు కొనసాగిస్తున్నట్లు ప్రచారం జోరుగా సాగుతుంది. సులాభ్‌కాంప్లెక్స్,కిరాణా బడ్డీలను అడ్డాగా చేసుకొని ఈ వ్యవహారాన్ని నడిపిస్తున్నట్లు తెలుస్తుంది. లేబర్ జంక్షన్ ప్రాంతానికి చెందిన ఓ వ్యక్తి, బిల్డింగ్ మేటిరియల్ సప్లై చేసే ఒక గుత్తేదారుడులు బుకీలుగా వ్యవహరిస్తూ పందెంరాయుళ్ళను వలలో వేసుకొని బెట్టింగ్‌లకు పాల్పడుతున్నారని ప్రచారం జరుగుతుంది. ఇదే కేంద్రంగా నగరంనుంచే కాకుండా జిల్లాల హద్దులు దాటి ఈ జూదం విస్తరించినట్లు తెలుస్తుంది. మొన్నటివరకు హైదరాబద్ నగరానికే పరిమితమైన బెట్టింగ్ పర్వం స్మార్ట్‌పోన్‌ల రాకతో మారుమూల ప్రాంతాలకు సైతం ఈ బెట్టింగ్ క్రీడ పాకింది. హైటెక్ టెక్నాలజీని ఉపయోగించి ఆన్ లైన్ బెట్టింగులకు పాల్పడుతూ పందెంరాయుళ్ళకు టోకరా వేసి బుకీలు తమ జేబులను నింపుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మోబైల్ పోన్లతో కమ్యూనికేటర్ పరికరాన్ని వినియోగిస్తు బెట్టింగ్‌ను నడుపుతున్నారని ప్రచారం జోరుగా సాగుతుంది. గతంలో ప్రపంచకప్, వన్డేలకు మాత్రమే బెట్టింగ్ కాసేవారు. ఇప్పుడు ఐపియల్ పుణ్యమాఅంటూ టి20లు రావడంతో పరిస్థితి మారిపోయింది. స్మార్ట్ పోన్లుతో వివరాలు సులువుగా తెలుస్తుండటంతో పందెం రాయుళ్ళు వ్యవహారంతా ఫోన్ల ద్వారానే జరిపిస్తున్నారు. యువత, విద్యార్థులే లక్ష్యంగా బుకీలు పావులు కదుపుతున్నారు. బాల్ కింత, పరుగులకు ఇంత అని భారీ మొత్తంలో పందాలు కాయడంతో కోట్ల రూపాయలు చేతులు మారుతున్నాయి. మ్యాచ్ గెలిచిన గెలవకపోయిన బుకీలకు లాభాల పంట పండుతుంది. దీంతో బుకీలు రెచ్చిపోతున్నారు. కాని పందెంరాయుళ్ళు మాత్రం ఒకసందర్భంలో కొంత మేలు జరిగిన మిగిలిన సమయంలో భారీగా నష్టం పోతున్నట్లు తెలుస్తుంది. బెట్టింగ్ కారణంగా ఇల్లు గుళ్ళయినా అప్పులపాలైన పందెంరాయుళ్ళ తీరుమారడంలేదు. గతంలో సంపన్న వర్గాలు, మద్యతరగతి వర్గాలవారే ఎక్కువగా బెట్టింగ్‌లు కాచేవారు. ఇప్పుడు రోజుకూలీలు, విద్యార్థులు, ఆటోవాలాలు ఈ పందెంలో పాల్గొంటున్నారు. సరైన నిఘా లేకపోవడంతో ఈ ముఠాలు పుట్టగొడుగులలా పుట్టుకొస్తున్నాయి. వీరి చర్యలు సృతి మించిపోతున్నాయని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బెట్టింగ్ జరుగుతున్న ప్రాంతం అటు గాజువాక పోలీస్ స్టేషన్ పరిది, ఇటు మల్కాపురం పోలీస్ స్టేషన్ పరిధికి మద్యలో ఉండడంతో వీరిపై పోలీసులు సరైన నిఘా లేకపోవడంతో పెద్దఎత్తున పందాలు జరుగుతున్నాయని తెలిసింది. మోసపోతున్న పందెంరాయుళు ఎవరికిచెప్పలేక పోవడంతో బుకీలు ఆడిందే ఆట పాడిందే పాటలా కొనసాగుతుంది. ఇప్పటికైన సంబంధిత అధికారులు ఈ చర్యలకు బ్రేకు వేయాలని పలు ప్రజాసంఘాలు, స్థానికులు కోరుతున్నారు.

అయితే దీనిపై గాజువాక సి.ఐ కోరాడ రామారావు, మల్కాపురం సి.ఐ. లంకా బాస్కరరావులను వివరణ కోరగా అటువంటిదేమి మా దృష్టికి రాలేదని, అయినా నిఘా పెడతామని, అటువంటిదేమైన ఉంటే తప్పక చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎవరినీ ఉపేక్షించేది లేదని తెలిపారు.



గాజువాక సి.ఐ - కోరాడ రామారావు



మల్కాపురం సిఐ - లంకా భాస్కరరావు

# విశాఖ.. మంచి వాతావరణ నగరం

- నగరానికి సీసీ కెమెరాల భద్రత పెంచుతాం
- హార్బర్‌లో అధునాతన పోలీస్ స్టేషన్ ప్రారంభం
- ముఖ్య అతిథిగా రాష్ట్ర డిజిపి ఆర్పీ ఠాకూర్




విశాఖ సిటీ : విశాఖ హార్బర్ మోడల్ పోలీస్ స్టేషన్‌ను గురువారం రాష్ట్ర డిజిపి ఆర్పీ ఠాకూర్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రశాంతమైన విశాఖ నగరాన్ని నిఘా నీడలో భద్రంగా ఉంచేందుకు కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నామని రాష్ట్ర వ్యాప్తంగా అందరి రక్షణే ధ్యేయంగా పోలీసు వ్యవస్థను నడిపేందుకు శాయశక్తులా కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ కృష్ణబాబు సిటీ పోలీస్ కమిషనర్ ఎస్ పి అక్కడ బాబ్జి జాయింట్ కలెక్టర్ సృజన తదితరులు పాల్గొన్నారు. విశాఖ మంచి నగరంగా పేరు ఉందని విశాఖకు కట్టుదిట్టమైన భద్రత కల్పించడంలో భాగంగా ముఖ్య కూడళ్లలో సీసీ కెమెరాలు భద్రతా బలగాలను పెంచడం జరుగుతుందని చెప్పారు. శ్రీలంకలో సీసీ కెమెరాలు ఉండటం వల్లే ఒక ఉగ్రవాది పట్టుబడడం జరిగిందని గుర్తు చేశారు. గస్తీని పెంచి నిఘా పెంచేందుకు సీసీ కెమెరాలు అన్ని సెంటర్లలో ఏర్పాటు చేస్తామన్నారు. సైబర్ క్రైం కూడా ఛాలెంజ్ గా ఉందని పూర్తిగా లేకుండా నగరంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని ఆయన పేర్కొన్నారు. కిడ్నీ రాకెట్ కేజీహెచ్‌లో జరుగుతున్న విషయంపై దర్యాప్తు చేస్తున్నా రన్నారు. పోలీసులకు మౌలిక సదుపాయాలు కల్పించాలన్న ఉద్దేశంతో ఈ అధునాతన పోలీస్ స్టేషన్ నిర్మాణాన్ని చేపడతామన్నారు. నిర్మాణం జరిగిందన్నా కోర్టు చైర్మన్ సహకారంతోనే ఈ అధునాతన పోలీస్ స్టేషన్ నిర్మాణం పూర్తయింది అన్నారు. విశాఖ మంచి వాతావరణం నగరమని జనాభా పెరుగుతున్న కొద్దీ పెరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు సురేష్ బాబు, శ్రీనివాస్, స్టేషన్ సీఐ, ఎస్ఐ తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ ఫ్లాష్ మొబ్‌తో అదరగొట్టిన మహిళలు, పిల్లలు

- యువత వన్ టూ మెనీలో ఉర్రుతలూగించిన మొబ్.
- ఈ రన్‌లో పాల్గొనేందుకు ఉచితంగ ప్రవేశం - వీ టీమ్ చైర్మన్ వీరుమామ
- మే 12న భారత దేశపు మొట్ట మొదటి డాన్సతాన్
- ప్రచార భాగంలో విశాఖ మహిళామణుల వినూత్న ప్రచారం
- వయోబేధం లేకుండా తరలి రానున్న విశాఖ ప్రజలు, యువత, మహిళల, కుటుంబ సభ్యులు
- మాతృదినోత్సవం సందర్బంగా కుటుంబ సమేతంగా వినూత్న రన్‌కి శ్రీకారం.
- ప్రత్యేకమైన విగ్గులు, రంగు రంగుల బుడగలు, దండలు ఉచితంగా వేదిక వద్ద సిద్ధం





విశాఖ సిటీ : ఆరోగ్య వైజాగ్ , ఆరోగ్య భారత్ అనే నినాదంతో ఇంతవరకు పాస్చాత్య దేశాలలో జరిగే అత్యంత వినోదభరిత, ఆహ్లాదకర, వినూత్నమైన రీతిలో వీ టీమ్ వైజాగ్ డానాతోన్ అనే ప్రత్యేకమైన డాన్సింగ్ రన్ ని విశాఖ వేదికగా అంతర్జాతీయ మాతృ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేస్తున్నారు. ఇలాంటి రన్ భారత దేశంలో మొట్టమొదటి సారి జరుగుతోందని , ఇది ఆరోగ్యం కోసం , ఆనందం కోసం ,కుటుంబ విలువలు మరియు మాతృమూర్తి ఆరోగ్యమే సమాజానికి ఆరోగ్యం అనే నినాదంతో నవ్వుతు , నృత్యం చేస్తూ అందరూ పరిగెడుతుంటారని , ఇలాంటి సంగీత నృత్య పరుగుని ఇంత వరకు చూసి ఉండరని, ఇందులో ప్రత్యేక నృత్యాలు, ఫ్లాష్ మోబ్స్, జుమ్బా, పంజాబీ డీల్, తీన్మార్, డాన్స్ సెల్ఫీస్ వంటివి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయని. విశాఖలో ఇలాంటి వినూత్న కార్యక్రమాలు నిర్వహించడం వలన విశాఖ బ్రాండ్ ఇమేజ్ పెరగడం తో పాటు, ఒక సరికొత్త అనుభూతిని పొందుతారు. అలాగే ఇది ఎటువంటి పందెం కాదు కనుక ప్రతి ఒక్కరూ, వయో బేధం లేకుండా చిన్న, పెద్ద,అందరు వచ్చి పాల్గొనేలా దీనిని రూపొందించారు. ఆదివారం ఉదయం 5:30 ప్రారంభం అయ్యే ఈ డాన్స్ తాన్ విశ్వప్రియ నుండి మొదలయ్యి ఆక్వా స్పోర్ట్స్ వరకు చేరుకొని మళ్లీ విశ్వప్రియకు చేరుకోవడంతో ముగుస్తుంది. ప్రతీ ఒక్కరికీ, ప్రశంసా పత్రం మరియు త్రాగే నీరు ఉచితంగా అందిస్తారు. పాల్గొనాలి అనుకునే వారు 9030598236 నంబర్లలో సంప్రదించవొచ్చు.

మరెందుకు ఆలస్యం కేవలం బ్రెజిల్, అమెరికా, ఆస్ట్రేలియా లాంటి దేశాలలో జరిగే ఈ వినూత్నమైన ఈవెంట్ కు సిద్ధం అయిపోండి. ఐతే పాల్గొనేవారు, తప్పకుండ షూస్ టీ-షర్ట్, ట్రాక్ పాంట్స్ తప్పకుండ వేసుకోవాలి.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com